E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 83 (కాంప్లిమెంటరీ కాపీ) 9-2 - 2024 పేజీలు : 14

Digital Edition

# కేసీఆర్.. ఎక్స్‌పైర్డ్ మెడిసిన్

**తెలంగాణ పట్ల ఆయనకు కమిట్‌మెంట్ లేదు.. మొహం చెల్లకనే అసెంబ్లీకి దూరంపదవి పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.. ప్రజలు బీఆర్ఎసను పట్టించుకోవట్లేదు**

**కాళేశ్వరంలో అవినీతి తేలడంతో తెరపైకి కేఆర్ఎంబీ.. ప్రాజెక్టులు అప్పగించిందే కేసీఆర్**

**సాగర్‌పైకి జగన్ పోలీసులను పంపితే ఏం చేశారు?.. ఇది తెలిసే ప్రజలు తిరస్కరించారు**

**మరింత పకడ్బందీగా టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు.. 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం**

**పాత గ్రూప్-1 రద్దు చేసి మళ్లీ నోటిఫికేషన్.. ప్రస్తుత అసెంబ్లీలోనే కులగణనపై తీర్మానం**

**అసెంబ్లీలోని చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 8 :
కేసీఆర్ ఎక్స్‌పైర్డ్ మెడిసిన్ లాంటి వారని, అధికారం పోవడాన్ని ఆయన ఇంకా జీర్ణించుకోలేక పోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ పట్ల ఆయనకు కమిట్‌మెంట్ లేదని విమర్శించారు. ఉంటే.. ఉభయసభలను ఉద్దేశించి చేసిన గవర్నర్ ప్రసంగానికి, శాసనసభ బీఏసీ సమావేశానికి కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. శాసనసభకు కేసీఆర్ బరాబర్ రావాలని, ప్రతిపక్ష నేతగా ఆయన బాధ్యత నిర్వర్తించాలనే తాను కోరుకుంటానన్నారు.



# ఆ రోజులు అంతమయ్యాయి!

కాళోజీ కవితతో బీఆర్ఎస్ సర్కారును దునుమాడిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై

బడ్జెట్ సమావేశాల తొలి రోజు శాసనసభలో ప్రసంగం

అధికారమున్నదని హద్దు పద్దు లేక అన్యాయ మార్గాలనార్జింపబూనిన రోజులంతమైనాయంటూ ప్రారంభం

వ్యవస్థలకు విలువలు.. సంస్థలకు స్వేచ్ఛ.. ప్రజా పాలన

నిర్దిష్ట గడువులోనే ఆరు గ్యారెంటీలు.. త్వరలోనే మరో రెండు

ఎంఎస్‌ఎంఈలు, పరిశ్రమలు, సేవా రంగాలకు నూతన విధానం

సమగ్ర ఇంధన, పర్యాటక పాలసీల రూపకల్పన

జనావాసాలకు దూరంగా 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లు

కొత్త శిఖరాలకు తెలంగాణ.. మాటల్లో కాదు చేతల్లో చూపిస్తాం

మన్మోహన్, సోనియాకు రాష్ట్రం రుణపడి ఉంటుంది: తమిళిసై

హైదరాబాద్, ఫిబ్రవరి 8:

అధికారమున్నదని హద్దు పద్దు లేక
అన్యాయమార్గాలనార్జింపబూనిన
అచ్చి వచ్చే రోజులంతమైనాయి
అచ్చి వచ్చే రోజులంతమైనాయి



# అన్నదాలపై దాష్టీకం

**-ఢిల్లీ-యూపీ సరిహద్దు వద్ద అడ్డుకున్న పోలీసులు**
**- డిమాండ్ల సాధన కోసం దీర్ఘకాల పోరాటం చేస్తున్న రైతన్నలు**

న్యూఢిల్లీ : డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ వైపు ప్రదర్శనగా వెళుతున్న వేలాది మంది అన్నదాతలను ఢిల్లీ-ఉత్తరప్రదేశ్ సరిహద్దులో పోలీసులు గురువారం అడ్డుకున్నారు. రాజధానిలోకి ప్రవేశించకుండా వారిని నిలువరించారు. ఆర్ఏఎఫ్, పోలీస్ సిబ్బంది నీటి ఫిరంగులు, బుల్డోజర్లు, క్రేన్లతో సరిహద్దు వద్ద మోహరించి యుద్ధ వాతావరణాన్ని తలపింపజేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి రాజధానిలో ప్రవేశించే వారిని తక్షణమే అరెస్ట్ చేసి తరలించేందుకు వీలుగా బస్సులను సిద్ధంగా ఉంచారు.



# సాగునీటి శాఖలో.. ఎన్నికల టెండర్లు రద్దు!

**రూ.8,877 కోట్ల విలువైన 69 పనులకు స్వస్తి**

**అసెంబ్లీ ఎన్నికలకు ముందు పిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం**

**వాటితో ఏ ఉపయోగం లేదని కాంగ్రెస్ సర్కారు భావన**

**పనులు దక్కించుకుని, ముడుపులు చెల్లించిన కాంట్రాక్టర్లు**

**ఇప్పుడు ఆ టెండర్లు రద్దు చేయనుండడంతో లబోదిబో**

**'తక్కువ వ్యయం.. ఎక్కువ ఆయకట్టు' సూత్రంతో రీ టెండర్లు**

హైదరాబాద్, ఫిబ్రవరి 8 :
అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సాగునీటి శాఖలో పిలిచిన టెండర్లను రద్దు చేయాలని కాంగ్రెస్ సర్కారు సూత్రప్రాయంగా నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.8,877 కోట్ల విలువ చేసే 69 టెండర్లను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వీటిలో రూ.6,655 కోట్ల విలువైన పనులు ఒక్క పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి చెందినవే. ఇక, రూ.1,658 కోట్లతో చేపట్టిన చెన్నూరు ఎత్తిపోతల పథకం కూడా రద్దు జాబితాలో ఉంది. దీనిపై గత ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.



# నాలుగు రోజులే అసెంబ్లీ

- 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- 13న ముగియనున్న సభ
- బీఏసీలో తుది నిర్ణయం

హైదరాబాద్:అసెంబ్లీ సమావేశాలను నాలుగు రోజులపాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) నిర్ణయించింది. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించనుంది. 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టాలనీ, దానిపై 12, 13 తేదీల్లో చర్చించాలని నిర్ణయించింది. గురువారం హైదరాబాద్‌లోని శాసనసభ ప్రాంగణంలోని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశమైంది.

## కేసీఆర్.. ఎక్స్‌పైర్డ్ మెడిసిన్

తెలంగాణ పట్ల ఆయనకు కమిట్‌మెంట్ లేదు.. మొహం చెల్లకనే అసెంబ్లీకి దూరం
పదవి పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.. ప్రజలు బీఆర్ఎసను పట్టించుకోవట్లేదు
కాళేశ్వరంలో అవినీతి తేలడంతో తెరపైకి కేఆర్ఎంబీ.. ప్రాజెక్టులు అప్పగించిందే కేసీఆర్
సాగర్‌పైకి జగన్ పోలీసులను పంపితే ఏం చేశారు?.. ఇది తెలిసే ప్రజలు తిరస్కరించారు
మరింత పకడ్బందీగా టీఎసపీఎస్సీ నోటిఫికేషన్లు.. 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం
పాత గ్రూప్-1 రద్దు చేసి మళ్లీ నోటిఫికేషన్.. ప్రస్తుత అసెంబ్లీలోనే కులగణనపై తీర్మానంఅసెంబ్లీలోని చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 :

కేసీఆర్ ఎక్స్‌పైర్డ్ మెడిసిన్ లాంటి వారని, అధికారం పోవడాన్ని ఆయన ఇంకా జీర్ణించుకోలేక పోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ పట్ల ఆయనకు కమిట్‌మెంట్ లేదని విమర్శించారు. ఉంటే.. ఉభయసభలను ఉద్దేశించి చేసిన గవర్నర్ ప్రసంగానికి, శాసనసభ బీఏసీ సమావేశానికి కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. శాసనసభకు కేసీఆర్ బరాబర్ రావాలని, ప్రతిపక్ష నేతగా ఆయన బాధ్యత నిర్వర్తించాలనే తాను కోరుకుంటానన్నారు. కానీ ఆయనకే మొహం లేక రావట్లేదన్నారు. ప్రజలు కూడా కేసీఆర్, బీఆర్ఎస్ గురించి పట్టించుకోవడం, ఆలోచించడం మానేశారన్నారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో గురువారం మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. కాళేశ్వరం నిర్మాణంలో అవినీతిపై నిబంధనల ప్రకారమే ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రాజెక్టుపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని, రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించినట్లు వెల్లడించారు. దీనిపై మంత్రివర్గంలో గానీ, అసెంబ్లీలో గానీ చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మిషన్ భగీరథపైనా విచారణకు ఆదేశించామన్నారు. కాళేశ్వరం అవినీతిని పక్కదారి పట్టించేందుకు కేఆర్ఎంబీ అంశాన్ని కేసీఆర్ తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని విమర్శించారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన చేపల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానంటూ కేసీఆర్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. బేసిన్లు లేవు.. బేషజాలూ లేవు.. అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే తెలంగాణ పట్ల ఆయనకున్న కమింట్‌మెంట్‌ను తెలియజేస్తోందన్నారు. కేసీఆర్ కమిట్‌మెంట్‌పై ఆయన మేనల్లుడు హరీశ్‌కూ అనుమానం ఉందన్నారు. కృష్ణా జలాల విషయంలో ఆయన చిత్తుశుద్ధిని చూసే.. ఆయకట్టు ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎసను తిరస్కరించారని, ఆయా జిల్లాల్లో ఆ పార్టీకి ఆ పార్టీకి కేవలం నాలుగు సీట్లే వచ్చాయని గుర్తు చేశారు. ఏపీ సీఎం వైఎస్ జగన్.. నాగార్జున సాగర్‌కు పోలీసులను పంపి ఆక్రమించినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారు? ప్రశ్నించారు.

### పకడ్బందీగా టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు

టీఎసపీఎస్సీ నోటిఫికేషన్ల అంశంలోనూ ప్రొసీజర్ ప్రకారమే ముందుకు వెళుతున్నామని సీఎం రేవంత్ తెలిపారు. నిరుద్యోగులు ఇబ్బందులుపడకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎసఎల్పీ కార్యాలయం మార్పు అన్నది స్పీకర్ నిర్ణయమని చెప్పారు. బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ తరపున కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్లు మాత్రమే ఇచ్చారని, ఇచ్చిన పేర్లలో హరీశ్‌రావు పేరు ఉంటే ఎందుకు అడ్డుకుంటామని ప్రశ్నించారు. అనుమతించాలా.. లేదా అన్నది స్పీకర్ నిర్ణయమని స్పష్టం చేశారు. రేపు కేటీఆర్‌కు బదులుగా హిమాన్షు వస్తానంటే.. అనుమతించేస్తామా? అని నిలదీశారు. కులగణనపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనను కలవడంపై స్పందిస్తూ.. సీఎం తాను ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే కేసీఆర్‌నూ కలుస్తానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ.. ఆయన ఒక నాన్ సీరియస్ పొలిటీషియన్, అలాంటి వాళ్ల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని సోనియాగాంధీని కలిసి కోరామని తెలిపారు.

### ఇసుక అంతా.. అవినీతి దందా

"ఇసుక అక్రమ రవాణాపై ఈనెల 3 నుంచి రవాణా విభాగంతో నిజామాబాద్, వరంగల్ రూట్లలో ఆకస్మిక తనిఖీలు చేయించాను. 83 ఇసుక లారీలను తనిఖీ చేస్తే.. 22 లారీలకు అసలు అనుమతే లేదు. ఒకే పర్మిట్, ఒకటే నెంబర్‌తో నాలుగైదు లారీలు ఇసుక రవాణా చేస్తున్నట్లు తేలింది. ఈ లెక్కన మొత్తం ఇసుకలో 25 శాతానికిపైగా అక్రమంగా తరలిపోతోంది.. అక్రమాలను గుర్తించాల్సిన టీఎసఎండీసీ అధికారులు ఏం చేస్తున్నారు? నిద్రపోతున్నారా?" అని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎసఎడీసీ అధికారులతో గురువారం సచివాలయంలో సమీక్షించారు. ప్రస్తుత ఇసుక విధానం అవినీతి దందాగా మారిందన్నారు. అక్రమాలకు ఆస్కారం లేని విధంగా కొత్త పాలసీని తీసుకురావాలని సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలని, 48 గంటల్లోగా అధికారులు పద్ధతి మార్చుకోవాలని గడువు విధించారు. రెండురోజుల తర్వాత విజిలెన్స్, ఏసీబీలతో తనిఖీలు చేయించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. టోల్‌గేట్ల వద్ద నమోదైన డేటా ఆధారంగా ఇసు క లారీల తతంగాన్ని బయటకు తీయాలని, బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని స్పష్టం చేశారు. టీఎసఎండీసీ కేంద్రంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టి, గనులు, భూగర్భ వనరుల విభాగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని సీఎసను ఆదేశించారు. కాగా, హైదరాబాద్ చుట్టుపక్కల అనుమతి లేకుండా నిర్వహించే స్టోన్ క్రషర్స్‌ను సీజ్ చేయాలని సీఎం ఆదేశించారు. అనుమతులు ఇచ్చేటప్పుడే ఆ భవనాల వివరాలు సదరు విభాగానికి చేరేలా ఇంటిగ్రేటేడ్ ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని సూచించారు. గ్రానైట్, ఖనిజాల అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు జియో ట్యాగింగ్, జీపీఆర్ఎసను వినియోగించాలని పేర్కొన్నారు. గ్రానైట్‌తోపాటు ఇతర క్వారీలకు సంబంధించిన పెండింగు కేసుల వివరాలు, పురోగతిపై నివేదిక అందించాలని ఆదేశించారు.

### నాయకుల జోక్యం ఉండదు

భూగర్భ, గనుల శాఖలో అవినీతిపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు తమ సమస్యలనూ సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. దీనిపై సీఎం స్పందిస్తూ.. "ఇప్పుడు మీపై ఎవరి ఒత్తిడి ఉండదు. అవినీతి, అక్రమాలపై కఠినంగా వ్యవహరించండి.. అక్రమాలను అడ్డుకోకుండా మీ విధుల్లో ఎవరూ జోక్యం చేసుకోరు" అని చెప్పినట్లు తెలిసింది.

## సాగునీటి శాఖలో.. ఎన్నికల టెండర్లు రద్దు!

రూ.8,877 కోట్ల విలువైన 69 పనులకు స్వస్తి
అసెంబ్లీ ఎన్నికలకు ముందు పిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం
వాటితో ఏ ఉపయోగం లేదని కాంగ్రెస్ సర్కారు భావన
పనులు దక్కించుకుని, ముడుపులు చెల్లించిన కాంట్రాక్టర్లు
ఇప్పుడు ఆ టెండర్లు రద్దు చేయనుండడంతో లబోదిబో
'తక్కువ వ్యయం.. ఎక్కువ ఆయకట్టు' సూత్రంతో రీ టెండర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 :

అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సాగునీటి శాఖలో పిలిచిన టెండర్లను రద్దు చేయాలని కాంగ్రెస్ సర్కారు సూత్రప్రాయంగా నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.8,877 కోట్ల విలువ చేసే 69 టెండర్లను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వీటిలో రూ.6,655 కోట్ల విలువైన పనులు ఒక్క పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి చెందినవే. ఇక, రూ.1,658 కోట్లతో చేపట్టిన చెన్నూరు ఎత్తిపోతల పథకం కూడా రద్దు జాబితాలో ఉంది. దీనిపై గత ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కుప్టి ప్రాజెక్టును చేపడితే గ్రావిటీతో నీటిని తరలించేందుకు అవకాశం ఉంటుందని, అలాకాకుండా చెన్నూరు ఎత్తిపోతలను చేపడితే దీర్ఘకాలం ఉపయోగం ఉండదని వివరించారు. ఈ ప్రాజెక్టును పైసల కోసమే చేపట్టినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. నిజానికి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాలని భావిస్తున్న విషయం తెలిసిందే. రూ.10 వేల కోట్లతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టడమే కాకుండా గ్రావిటీతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని ప్రతిపాదించింది. దాంతో, చెన్నూరు ఎత్తిపోతల పథకం కథ క్లోజ్ కానుంది. చిన్నా పెద్దా కలిపి మొత్తంమీద 69 టెండర్లను రద్దు చేసి కొత్త ప్రాజెక్టులకు టెండర్లను పిలవనున్నారు. ఇప్పటికే టెండర్లు ద క్కించుకొని అడ్వాన్సుగా అభ్యర్థులకు ముడుపులు కూడా చెల్లించుకున్న కాంట్రాక్టర్లు, తాజా నిర్ణయంతో గగ్గోలు పెడుతున్నారు. వాస్తవానికి, ఈ టెండర్లన్నింటినీ ఎక్సెస్ ధరతో సదరు కాంట్రాక్టర్లకు కట్టబెట్టారు. ఒక్కో టెండర్‌ను 4.5 శాతం నుంచి 4.6 శాతం రేట్లు పెంచి మరీ కట్టబెట్టారు. తద్వారా, 10 శాతం మేర అభ్యర్థులకు ఖర్చు పెట్టాలని కాంట్రాక్టర్లకు నిర్దేశించారని, దానిని కూడా రెండు వాయిదాల్లో చెల్లింపులు చేయాలని సూచించారని ప్రచారం జరిగింది.

అందులో 5 శాతాన్ని ఎన్నికల ముందే అప్పజెప్పి.. మళ్లీ అధికారంలోకి వచ్చి.. పనులు చేపడితే మిగిలిన 5 శాతాన్ని ఇవ్వాలనే విధంగా వీరితో మౌఖిక ఒప్పందాలు జరిగాయని తెలుస్తోంది. అయితే, ముడుపులు తీసుకున్న వారంతా ఓడిపోవడం, ప్రభుత్వం కూలిపోవడంతో అడ్వాన్స్ కింద చెల్లించిన మొత్తాలను తిరిగి రాబట్టుకోవడం దైవాధీనంగా మారింది. ఇప్పుడు ఏకంగా టెండర్లను రద్దు చేయడంతో తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని కాంట్రాక్టర్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం రూ.55,086 కోట్లు. కాగా.. గత ఏడాది నవంబరు దాకా రూ.27,553 కోట్లు ఖర్చు చేశారు. అయినా.. ఒక్క ఎకరా కొత్త ఆయకట్టుకు కూడా నీరివ్వలేదు. అలాగే, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణ అంచనా వ్యయం రూ.1,27,872 కోట్లు కాగా.. దీనికి 2023 నవంబరు దాకా రూ.93,872 కోట్లు ఖర్చు పెట్టారు. అయితే, ఇప్పటిదాకా ఈ ప్రాజెక్టు హెడ్ వర్క్‌గా భావించే కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్‌హౌస్ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసిన నీళ్లు 160 టీఎంసీలు మాత్రమే. ఇక, సాగునీరు అందింది కేవలం 1.62 లక్షల ఎకరాలకేనని తాజా లెక్కలతో తేల్చారు. అలాగే, సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మ బ్యారేజీ బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.16,438 కోట్లు కాగా.. రూ.8,186 కోట్లు ఖర్చు చేశారు. అయినా, ఒక్క ఎకరా కూడా సాగులోకి రాలేదని తేల్చారు. గడిచిన పదేళ్లలో రూ.1.82 లక్షల కోట్లు వెచ్చించగా.. కేవలం 17.24 లక్షల ఎకరాలే సాగులోకి వచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో, తక్కువ వ్యయం-ఎక్కువ ఆయకట్టు సూత్రంతో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేయాలని నిర్ణయించింది.

### ప్రాజెక్టులే కాదు.. చెక్‌డ్యామ్‌లు కూడా..

అసెంబ్లీ ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా చెక్‌డ్యామ్‌లను మంజూరు చేసింది. అవసరం ఉన్నా లేకున్నా వీటికి పరిపాలన అనుమతులు ఇచ్చింది. ప్రాజెక్టులు లేనిచోట శాసనసభ్యులకు చెక్‌డ్యామ్‌లతో ఆదాయం సమకూర్చాలని ఇబ్బడిముబ్బడిగా టెండర్లు పిలిచి కట్టబెట్టారు. అయితే, వీటి పనులేవీ ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలోనే, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కారు రూ.500 కోట్లకుపైగా విలువ చేసే చెక్‌డ్యామ్‌ల టెండర్లు రద్దు చేయనుంది. వాస్తవానికి, ప్రధాన రిజర్వాయర్లకు నదుల ద్వారా వరదలతో పూడిక చేరకుండా అడ్డుకోవడం, భూగర్భ జలాల పెంచడమే చెక్‌డ్యామ్‌ల ప్రధాన ఉద్దేశం. కానీ, గత ప్రభుత్వం మంజూరు చేసిన చెక్‌డ్యామ్‌లన్నీ ఎమ్మెల్యేలకు ఎన్నికల ఖర్చును కూడబెట్టడానికి సంబంధించినవేనని ప్రభుత్వం గుర్తించింది. దాంతో నిర్దేశిత ప్రయోజనాలు చేకూర్చని పనులకు స్వస్తి పలికే పనిలో ఉంది.

## ఆ రోజులు అంతమయ్యాయి!

కాళోజీ కవితతో బీఆర్ఎస్ సర్కారును దునుమాడిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై
బడ్జెట్ సమావేశాల తొలి రోజు శాసనసభలో ప్రసంగం
అధికారమున్నదని హద్దు పద్దు లేక అన్యాయ
మార్గాలనార్జింపబూనిన రోజులంతమైనాయంటూ ప్రారంభం
వ్యవస్థలకు విలువలు.. సంస్థలకు స్వేచ్ఛ.. ప్రజా పాలన
నిర్దిష్ట గడువులోనే ఆరు గ్యారెంటీలు.. త్వరలోనే మరో రెండు
ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలు, సేవా రంగాలకు నూతన విధానం
సమగ్ర ఇంధన, పర్యాటక పాలసీల రూపకల్పన
జనావాసాలకు దూరంగా 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లు
కొత్త శిఖరాలకు తెలంగాణ.. మాటల్లో కాదు చేతల్లో చూపిస్తాం
మన్మోహన్, సోనియాకు రాష్ట్రం రుణపడి ఉంటుంది: తమిళిసై

హైదరాబాద్, ఫిబ్రవరి 8:

అధికారమున్నదని హద్దు పద్దు లేక
అన్యాయమార్గాలనార్జింపబూనిన
అచ్చి వచ్చే రోజులంతమైనాయి
అచ్చి వచ్చే రోజులంతమైనాయి

..ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు కవిత ఇది! అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ తమిళిసై ఈ కవితతోనే ప్రసంగాన్ని ప్రారంభించారు. తద్వారా, గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దునుమాడారు. మార్పు, ధర్మబద్ధమైన ప్రగతి ఉమ్మడి ఆకాంక్షగా ఇటీవలి ఎన్నికలు నిలిచాయన్నారు. తమ ఆకాంక్షలు ప్రతిబింబించేలా నిజమైన స్వాతంత్ర్య, ప్రజాస్వామ్య పరిపాలనను రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకే, వారి విజ్ఞతను అభినందిస్తున్నానని అన్నారు. ఎన్నికల్లో వారి తీర్పు పౌర హక్కులకు, ప్రజాస్వామిక పాలనకు నిదర్శనమన్నారు. బడ్జెట్ సమావేశాల తొలిరోజు శాసనసభ, శాసన మండలి సభ్యులను ఉద్దేశించి గురువారం అసెంబ్లీలో ఆమె ప్రసంగించారు. "రాష్ట్ర ప్రజలు మాపై ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి కృతజ్ఞతతో ఉన్నాను. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రజా భవన్ ఎల్లవేళలా తెరిచే ఉంటుంది. తెలంగాణలో ఇప్పుడు ప్రజల కోసం ప్రజల ద్వారా ప్రజా పాలన జరుగుతోంది" అని గవర్నర్ వ్యాఖ్యానించారు.

నిజమైన ప్రజాస్వామ్య నిబద్ధతతో ప్రజలకు సేవకులుగా ఉంటామని పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నానన్నారు. ప్రజా పాలన ఉట్టిపడేలా ప్రభుత్వం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజలు తమ ఇబ్బందులను చెప్పుకోవడానికి సరైన వేదిక అని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఆరు గ్యారెంటీలను నిర్దిష్ట గడువులోగానే తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల్లో రెంటింటిని ఇప్పటికే అమలు చేశామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, ఇప్పటికే 15 కోట్ల మంది ఈ పథకాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమల్లోకి వస్తాయని, రూ.500కే గ్యాస్ సిలిండర్, అర్హులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు పథకాలను ప్రారంభిస్తామని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన టీఎసపీఎస్సీ ద్వారా 2 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ధరణి కమిటీ ద్వారా భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత తదితర హామీలనూ నిర్దిష్ట గడువులోగా అమలు చేస్తామని, రైతులు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన వాగ్దానాలకు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. వెనుకబడిన తరగతుల సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ అవకాశాలను అంచనా వేయడానికి అవసరమైన సమాచారాన్ని సకరించే ఉద్దేశంతో కులగణనను చేపట్టాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వారందరికీ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేస్తోందని అన్నారు. ప్రత్యేకించి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కృషిని గుర్తు చేసుకుంటున్నామని, రాష్ట్ర ఏర్పాటు వంటి చరిత్రాత్మక ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీకి తన ప్రభుత్వం రుణపడి ఉంటుందని చెప్పారు.

### ప్రజలపై భారం మోపకుండా..

పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టుల నుంచి విద్యా రంగం వరకూ తమ భవిష్యత్తు ప్రణాళికలో ఉన్నాయని గవర్నర్ వ్యాఖ్యానించారు. హైదరాబాదుకు గత వైభవాన్ని పునరుద్ధరించాలని, రాష్ట్రమంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలన్న లక్ష్యాలను పెట్టుకున్నామని చెప్పారు. ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతను పునరుద్ధరించడానికే ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రాన్ని విడుదల చేశామని, ప్రభుత్వ వనరులను గత ప్రభుత్వం ఎంత అసమర్థంగా, నిర్లక్ష్యంగా వినియోగించిందో స్పష్టంగా పేర్కొన్నామని తెలిపారు. గత ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే.. పదేళ్ల తర్వాత అప్పుల రాష్ట్రాన్ని అప్పగించారని, ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడమే తమకు తక్షణ సవాలని చెప్పారు. "గత దశాబ్ద కాలంలో నష్టపోయిన సంస్థలను తిరిగి కోలుకునేలా చేస్తాం. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ విలువలను పునరుద్ధరిస్తాం. అందుబాటులో ఉంటూ, రాజ్యాంగ సూత్రాలను పాటిస్తాం. టీఎసపీఎస్సీ, ఎస్‌హెచ్‌ఆర్‌సీ, సమాచార కమిషన్, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలకు స్వేచ్ఛను కల్పిస్తాం" అని వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాతావరణ మార్పుల నుంచి మార్కెట్ ఒడిదుడుకుల వరకు వారు ఎదుర్కొనే ప్రతి సవాలును గుర్తించి వారి అభివృద్ధికి దోహదపడే పటిష్ఠ విధానాలను అమలు చేస్తామని తెలిపారు. రైతు భరోసా, రుణాల మాఫీ, పంట మార్పిడి, ఉద్యానవన అభివృద్ధి, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతాంగ సాధికారతను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఎంఎస్ఎంఈలకు నూతన విధానం

సామర్థ్య పెంపు, ఆర్థిక సహాయం, మార్కెట్ సౌలభ్యం, పారిశ్రామిక ఖాయిలాల నివారణకు తోడ్పాటునందిస్తూ నూతన ఎంఎసఎంఈ విధానాన్ని తీసుకువస్తామని గవర్నర్ తమిళిసై ప్రకటించారు. ఇందుకు ప్రత్యేక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు, సేవా రంగాలు కీలకమని, ఉత్తమ పద్ధతుల అధ్యయనం ద్వారా ఆ రెండు రంగాలను పరిపుష్టం చేస్తామని, ఇందుకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. మౌలిక సదుపాయాల నిర్వహణకు కొత్త వ్యవస్థలను తీసుకురానుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, దివ్యాంగులు, మైనారిటీ వర్గాలు పారిశ్రామికంగా ముందడుగు వేసేలా నిర్దిష్ట చర్యలు చేపడుతుందన్నారు. 1000 నుంచి 3000 ఎకరాల విస్తీర్ణంతో జనావాసాలకు దూరంగా 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని రోజులకే దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ పారిశ్రామిక దిగ్గజాలతో మాట్లాడారని, ఫలితంగా రూ.40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి వారు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. కృత్రిమ మేధ (ఏఐ) కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలంటూ కంపెనీలను ఆహ్వానించామని, తద్వారా దేశంలోనే హైదరాబాదును కృత్రిమ మేధకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, 50-100 ఎకరాల్లో 'ఏఐ సిటీ'ని ఏర్పాటు చేస్తామని వివరించారు. 'ఇండస్ట్రీ 4.0' అవసరాలను తీర్చడానికి రూ.2000 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఐటీఐలన్నింటినీ ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మార్చబోతున్నామన్నారు. సౌర, పవన, హైబ్రిడ్ (సౌర, పవన)తోపాటు పంప్డ్/బ్యాటరీ ఇంధనం వంటి అన్ని రకాల హరిత ఇంధనాలను ప్రోత్సహించడానికి సమగ్ర 'ఇంధన పాలసీ'ని రూపొందిస్తున్నామన్నారు. సమగ్ర పర్యాటక విధానంతో ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలిపారు. బడ్జెట్ ప్రక్రియ మొక్కుబడి తంతు కాదని, ఖర్చు చేసే ప్రతి రూపాయీ తెలంగాణ సంక్షేమం, పురోగతికి దోహదపడేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. "చివరిగా.. మాటల కంటే చేతలు ముఖ్యం. ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుతాయి. సంస్కరణలను అమలు చేస్తాం. అభివృద్ధి, సంపద సృష్టిలో తెలంగాణ నూతన శిఖరాలకు చేరుతుంది. ఉజ్వల తెలంగాణ సాధన దిశగా ప్రయాణాన్ని కొనసాగిద్దాం" అంటూ గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## అన్నదాతలపై దాష్టీకం

-ఢిల్లీ-యూపీ సరిహద్దు వద్ద అడ్డుకున్న పోలీసులు
- డిమాండ్ల సాధన కోసం దీర్ఘకాల పోరాటం చేస్తున్న రైతన్నలు

న్యూఢిల్లీ : డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ వైపు ప్రదర్శనగా వెళుతున్న వేలాది మంది అన్నదాతలను ఢిల్లీ-ఉత్తరప్రదేశ్ సరిహద్దులో పోలీసులు గురువారం అడ్డుకున్నారు. రాజధానిలోకి ప్రవేశించకుండా వారిని నిలువరించారు. ఆర్ఏఎఫ్, పోలీస్ సిబ్బంది నీటి ఫిరంగులు, బుల్డోజర్లు, క్రేన్లతో సరిహద్దు వద్ద మోహరించి యుద్ధ వాతావరణాన్ని తలపింపజేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి రాజధానిలో ప్రవేశించే వారిని తక్షణమే అరెస్ట్ చేసి తరలించేందుకు వీలుగా బస్సులను సిద్ధంగా ఉంచారు. పార్లమెంటును ఘెరావ్ చేయాలని నోయిడా, గ్రేటర్ నోయిడాకు చెందిన 160 గ్రామాల ప్రజలు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ, దాద్రీ నుండి తమను తరిమివేయడాన్ని వారంతా వ్యతిరేకించారు. ఎన్టీపీసీ కోసం గతంలో భూము లు ఇచ్చిన రైతులందరికీ సమానంగా నష్టపరిహారం చెల్లించాలని, బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, తమ కోసం ఆస్పత్రిని నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ నోయిడాలో ఎనిమిది రోజుల పాటు ధర్నా చేశామని, ఎన్టీపీసీ, నోయిడా అథారిటీ ప్రాంతాలలో రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నామని వారు తెలిపారు. నోయిడా-గ్రేటర్ నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేను రైతులు దిగ్బంధించినట్లు వార్తలు అందాయి. నోయిడా సెక్టార్-24లో ఉన్న ఎన్టీపీసీ కార్యాలయం వద్ద గత సంవత్సరం డిసెంబర్ 18న రైతులు సమ్మె చేశారు. అంతకుముందు వారిని ఎన్టీపీసీ ప్రధాన ద్వారానికి కొద్ది దూరంలోనే పోలీసులు నిలిపివేయడంతో రోజంతా నిరసనకు దిగారు. ఎన్టీపీసీ దాద్రీ ప్లాంట్ కారణంగా తాము నష్టపోయామని 24 గ్రా మాల ప్రజలు ఆరోపించారు. భారతీయ కిసాన్ పరిషత్ నేత సుఖ్‌బీర్ ఖలీఫా నేతృత్వంలో రైతులు ఆందోళన కొనసాగిస్తున్నారు. 'ఎన్టీపీసీ దాద్రీ వద్ద రైతు లు అనేక నెలలుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీర్ఘకాలిక ఉద్యో మాన్ని ప్రారంభించారు. అనేక దఫాలుగా అధికారులతో చర్చలు జరిగాయి. రైతుల డిమాండ్లు సమంజసమైనవేనని వారు అంటున్నప్పటికీ వాటిని నేటి వరకూ నెరవేర్చలేదు. అందుకే ఈసారి నిర్ణయాత్మక పోరుకు సిద్ధమయ్యాం' అని ఆయన చెప్పారు. కాగా బాధితులకు సమాన నష్టపరిహారం, కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడం సాధ్యంకాదని ఎన్టీపీసీ అంటోంది.

## నాలుగు రోజులే అసెంబ్లీ

- 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- 13న ముగియనున్న సభ
- బీఏసీలో తుది నిర్ణయం

హైదరాబాద్:

అసెంబ్లీ సమావేశాలను నాలుగు రోజులపాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) నిర్ణయించింది. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించనుంది. 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టాలనీ, దానిపై 12, 13 తేదీల్లో చర్చించాలని నిర్ణయించింది. గురువారం హైదరాబాద్‌లోని శాసనసభ ప్రాంగణంలోని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశమైంది. బీఏసీ బీఏసీ సమావేశానికి కాంగ్రెస్ తరపున సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విప్ బీర్ల ఐలయ్య, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. సమావేశానికి బీజేపీ దూరంగా ఉన్నది.

బీఏసీకి హరీష్‌రావు%౯౮%నిబంధనలు ఒప్పుకోవన్న మంత్రి శ్రీధర్‌బాబు

బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బదులుగా హరీశ్‌రావు హాజరయ్యారు. బీఏసకి సమర్పిం చిన సభ్యులు కాకుండా హరీశ్ హాజరు కావడవేంటని అభ్యంతరం తెలిపారు. స్పీకర్ అనుమతితో కేసీఆర్ స్థానం లో తాను హాజరైనట్టు హరీశ్‌రావు వివరణ ఇచ్చినట్టు తెలిసింది. అయినా కుదరదని మంత్రి శ్రీధర్ బాబు తెలి పారు. దీంతో చేసేదేమీ లేక బీఏసీ సమావేశం మధ్యలో నుంచి హరీశ్‌రావు బయటకు వెళ్లిపోయినట్టు తెలిసింది.



## వచ్చే ఎన్నికల్లో బీజేపీ ని గెలిపించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 8 వలిగొండ. ప్రజా గొంతుక ప్రతినిధి

గావ్ చలో గర్ చలో కార్యక్రమంలో భాగంగా గురువారం.వలిగొండ మండలం లోని నాగారం, మాందాపురం, సంగెం గోకారాం, సుంకిషాల, నేమిలికాల్వ,గొల్నేపల్లి పలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఈ పదేండ్ల కాలంలో ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మొదలైన వాటి గురించి ప్రజలకు తెలియజేయడానికి ఉపాధి హామీ కూలీల దగ్గరకు ,ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి మోడీ కి సపోర్ట్ చేయాల్సిందిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్చార్జ్, భువనగిరి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాచకొండ కృష్ణ, ఏలే చంద్ర శేఖర్, కణతల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్,కందుల తానీషా, యాది రెడ్డి,మంద నర్సింహ,కందికట్ల లక్ష్మణ్ పోలు నాగయ్య బర్ల సత్తయ్య, మంగ జగన్,మందుల నాగరాజు, బైరు మల్లేశం,తదితరులు పాల్గొన్నారు

## బిజేపి ప్రభుత్వం ఫెడరల్ విలువలను దెబ్బతీస్తోంది, రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తోంది

### -సిపిఎం జిల్లా కార్యదర్శి, అన్నవరపు కనకయ్య

ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 8 /




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ,ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, బిజెపి యేతర రాష్ట్రాలను నిర్వీర్యం చేసే విధానాలను నిరసిస్తూ స్థానిక మంచికంటి భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఢిల్లీలో కేరళ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించారు, బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సభా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని బిజెపి యేతర రాష్ట్రాల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని, రాష్ట్రాల హక్కులను లాగేసుకొని స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందని, రాష్ట్రాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువలను ఖూనీ చేస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా ఇవ్వట్లేదని, గవర్నర్ ను ప్రయోగించి రాష్ట్ర పరిపాలన వ్యవస్థను దెబ్బతీస్తున్నారని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో రాష్ట్రాల అధికారాలు, విధులను అతిక్రమించే చట్టాలను రూపొందిస్తోందనీ, రాష్ట్ర శాంతిభద్రతలపై కూడా చట్టాలు చేస్తున్నారని అన్నారు. తమని ఎన్నికల్లో స్వాగతించని కేరళ,తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో, అనేక అంశాల్లో తీవ్ర పక్షపాతం చూపుతోందని,తీరని అన్యాయం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, లిక్కి బాలరాజు, కె. బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, పార్టీ కొత్తగూడెం పట్టణ నాయకులు జునుమాల నగేష్ ప్రజాసంఘాల నాయకులు డి.వీరన్న,వీరభద్రం,లక్ష్మి,గండమళ్ళ భాస్కర్,అభిమన్యు , నాగకృష్ణ,రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముస్లింలు షబే-ఏ-మేరాజ్కు నమాజ్



కల్వకుర్తి ఫిబ్రవరి 08 ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

బుధవారం రాత్రి జరుపుకున్నారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున జామ మస్జిద్ మసీదుల్లో సాముహికంగా ఇషా నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు రాత్రి మసీదుల్లో ప్రత్యేక నఫీల్ జమాజులు చేస్తు ప్రత్యేక దువాలు,తహజ్జు నమాజ్లు చేస్తూ గడిపారు. మసీదులకు విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మసీదుల్లో తెల్లవారు వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## గురుకుల పాఠశాలకు ఫాతిమా షేఖ్ పేరు పెట్టాలి.

### ముఖ్య మంత్రి కు లేఖ రాసిన ఓ సామాన్య పౌరుడు.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్.

భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ పేరు ను తెలంగాణా మైనారిటీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాలలు, కళాశాలలకు పెట్టాలని సుల్తానాబాద్ పట్టనానికి చెందిన మొహమ్మద్ యూసుఫ్ అలీ అనే సామాన్య పౌరుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు లేఖ రాశారు.సావిత్రీ బాయి పూలేతో కలిసి బాలిక విద్యకు కృషి చేసిన మహిళ కు చరిత్ర లో అంతగా ప్రాముఖ్యత లభించలేదని,పూలే దంపతులు బాలికా విద్యకు కృషి చేస్తుండగా సమాజం అంగీకరించక పోవడంతో వారికి ఉస్మాన్ షేక్, అతని సోదరి ఫాతిమా షేఖ్ ఆశ్రయం కల్పించి పుణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో పాఠశాలను నెలకొల్పారని గుర్తు చేశారు.ఫాతిమా షేఖ్ ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర లో నిలిచి పోయారు.కానీ తన సేవలకు తగిన గౌరవం లభించలేదు. ఫాతిమా షేఖ్ గొప్ప తనాన్ని,ఆమె సేవల గురించిన ప్రస్తావన, ఆమె చరిత్ర, రాబోయే తరాలకు స్ఫూర్తి నింపేలా ఫాతిమా షేఖ్ సేవలను గౌరవిస్తూ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు, ఫాతిమా షేఖ్ నామకరణం తో తగిన గౌరవం ఇచ్చినట్లవుతుందని తన లేఖలో మనవి చేశారు. ఈమెయిల్ ద్వారా ముఖ్య మంత్రి కార్యాలయం తో పాటు, మంత్రి శ్రీధర్ బాబు కు పంపిన ఒక సామాన్యుడి లేఖ కు ముఖ్య మంత్రి కార్యాలయం ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటాలి



– మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈ నెల 8వ తేదీ నుంచి 11 తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనబోయే నాగర్ కర్నూల్ జిల్లా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ కోరారు. జిల్లా నుండి 9 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని అయన అన్నారు. ఈ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో 35సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పై బడిన మెన్,ఉమెన్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నరసింహ,వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్,వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులు సుభాషిణి,రాజన్ గౌడ్, సభ్యులు మహేష్,లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు తదితరులు అభినందించారు.

## మల్లురవికి. వంశీచందర్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థులుగా ప్రకటించాలి.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో



కల్వకుర్తి ఫిబ్రవరి 08 ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నటువంటి 2 పార్లమెంటు నియోజకవర్గలు 1)నాగర్ కర్నూల్ నుంచి డాక్టర్ 2)మల్లురవికి.మహబూబ్ నగర్ డాక్టర్ వంశీచందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులుగా టికెట్లు కేటాయించాలని తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన పిఎసిఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి పదములో దూసుకుపోవాలంటే వీరిద్దరికీ పార్లమెంట్ అభ్యర్థులుగా అధిష్టానము ప్రకటించాలని అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి డి మోహన్ రెడ్డి.మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. మండల ఎంపిటిసి సంఘం అధ్యక్షులు జోగు రమేష్ పాల్గొన్నారు

## బర్లిపేట్ ఫిల్టర్ బెడ్ ను సందర్శించిన సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటిసి నాయకత్వం



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 8 /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కొత్తగూడెం కార్పొరేట్ లోని ఫిల్టర్ బెడ్ లో మంచినీటి సరఫరా పరిస్థితులను పరిశీలించడానికి సివిల్ డిపార్ట్మెంట్ అధికారి అయినటువంటి డిప్యూటీ సూపరింటెంట్ ఇంజనీర్ రవి గారితో కలిసి ఏఐటీయూసీ నాయకత్వం ఫిల్టర్ ఛాంబర్ లను అదేవిధంగా మంచినీటి చాంబర్ ను మరియు క్లోరినైజేషన్ ప్లాంటును పరిశీలించి కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగింది. అందుకు స్పందించిన సివిల్ అధికారి చాంబర్ల పర్యవేక్షణ గురించి దానిలో నీటిలో పేరుకుపోతున్న నాచు అదే విధంగా ఆయిల్ పేరుకు పోతుందని దాన్ని ప్రతి రోజు శుభ్రం చేయటానికి మనుషుల్ని కేటా ఇస్తున్నామని అదేవిధంగా పరిశుభ్రమైన మంచినీటిని కార్మికుల వాడలకు మరియు కార్పొరేట్ లో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లకు సరఫరా చేస్తున్నామని మంచినీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు జరగకుండా నిత్యము పరిశీలిస్తామని తెలియ చేశారు. ఈ పర్యవేక్షణలో యూనియన్ నాయకులు రా వాటర్ ఛాంబర్ లను మరియు మంచినీటి చాంబర్లను చూసి వాటి మెయింటెనెన్స్ ప్రస్తుతం బాగానే ఉన్నట్టుగా గుర్తించడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా మంచినీటి సరఫరాను మెరుగైన రీతిలో సరఫరా చేసి కార్మికులకు వారి కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని అందించాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాబోయే యెండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికవాడల్లో నీటి కొరతలేకుండ చూడాలని ఆయన్ని కోరారు. ఈ కార్యక్రమం లో వంగా వెంకట్ సెంట్ సెంట్రల్ సెక్రెటరీ, జి వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ, ఎస్వీ రమణమూర్తి కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ, రాములు, గట్టయ్య నితిన్, క్రిస్టఫర్, బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం కాజీ పురం లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి మల్లు నందిని విక్రమార్క చేతులు మీదుగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు. అనంతరం మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషం కలిగించింది అని సత్యసాయి సేవా సంస్థ సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని తెలిపారు.

కళాశాల యాజమాన్యం కోరిన విధంగా ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మల్లు నందిని విక్రమార్క వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాలిటెక్నిక్ కళాశాల స్టాప్. విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కి లస్సీ పాయింట్ మరియు ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించిన డా.కోట రాంబాబు.



ప్రజా గొంతుకన్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

బోనకల్ మండల కేంద్రం లోని గోవిందాపురం(ఎల్ )గ్రామానికి చెందిన జెట్టం మల్లేష్ చే నూతనంగా ఏర్పాటు చేసిన లక్కి లస్సీ పాయింట్ మరియు ఐస్ క్రీమ్ పార్లర్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు ప్రారంభించారు. నూతనంగా షాప్ ప్రారంభం చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు ను కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ మోదుగు సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ బండి వెంకటేశ్వర్లు, చిలకా వెంకటేశ్వర్లు, రాములు నాయక్, ఏలియేలు, హేమోన్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండలాల వారీగా కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




మునుగోడు నియోజకవర్గంలోని మండలాల వారీగా బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం 9/2/2024 రోజున నిర్వహించడం జరుగుతుంది. అదేరోజు ఉదయం పది గంటలకు నారాయణపురం వేదిక పుట్టపాక ఫంక్షన్ హాల్.మధ్యాహ్నం 12 గంటలకు చండూర్ ( మండల మరియు మున్సిపాలిటీ) వేదిక భవాని పంక్షన్ హాల్ .మధ్యాహ్నం రెండు గంటలకు మర్రిగూడ మరియు నాంపల్లి మండలాలు వేదిక విజయ గార్డెన్ మర్రిగూడ .

సమావేశ యొక్క ముఖ్య ఉద్దేశం ,కృష్ణా ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కేఅర్ఎంబి కి అప్పగించే చర్యలను నిరసిస్తూ బిఅర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఅర్ ఈ నెల 13 న నల్లగొండలో నిర్వహిస్తున్న బారీ బహిరంగ సభ విజయవంతం చేయుట గురుంచి . ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బహిరంగ సభ ఇంచార్జ్ శ్రీధర్ విచ్చేస్తున్నారు.కావున ప్రజా ప్రతినిదులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి చేశారు.

## ఐ.ఎన్.టి.యు.సీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా మేరావత్ లక్ష్మణ్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన మేరావత్ లక్ష్మణ్ నాయక్ ను ఐ.ఎన్.టి.యు.సి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని లక్ష్మణ్ నాయక్ అన్నారు. గత పది సంవత్సరాలుగా అనేక మంది కార్మికులను రక్షించటంలో పాత్ర పోషించిన అనుభవం ఇప్పుడు కలిసి వచ్చే అంశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, ప్రశాంత్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యా రెడ్డి, నర్మదా రెడ్డి వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్






**7 కేసులలో 12 తులాల బంగారం, 53 తులాల వెండి వస్తువులు, పల్సర్ బైకు స్వాధీనం**

మహబూబాబాద్ రూరల్ సిఐ,మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి బి రమేష్, మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ రామారావు వారి సిబ్బందితో మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద వెహికల్ చెకింగ్ చేయుచుండగా ఒక పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారిని పట్టుకొని బండికాగితాలు అడుగారు. వారి వద్ద ఎలాంటి బండి కాగితాలు లేకపోవడంతో అనుమానంతో వారిని విచారించగా వీరు ఇరువురు మరియు కన్నా రేణుక తో కలిసి గత కొద్ది రోజుల నుండి కొత్తగూడెం, మహబూబాబాద్ మరియు మహబూబాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసి వాటిని వరంగల్ లో అమ్ముకు రావడానికి దొంగతనం చేసిన పల్సర్ బండిపై పోతున్నామని ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 5 కేసులకు సంబందించిన సొత్తును స్వాదీనపర్చుకోన్నారు. నిందితుల వివరాలుపొన్నాల శివశంకర్ సత్యనారాయణపురం యానం బైలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..ఎడ్ల సుమన్ అనంతారం, మహబూబాబాద్.

పరారీలో ఉన్న నిందితురాలి వివరాలుకన్నా రేణుక దాసరి జంపయ్య నిందితుల వద్ద నుండి స్వాదీనం చేసుకున్న ప్రాపర్టీ వివరాలు1) 12తులాల బంగారం2) 53తులాల వెండి3) పల్సర్ బైక్ %టూ 28ఱ0251% మొత్తం విలువ 5,60,000/- వివరాల్లోకి వెలితే భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన శివశంకర్ చిన్నప్పటినుండి ఏమి చదువుకోకుండా కూలీ పనులు చేసుకుంటూ బతికినాడు. 2008 సంవత్సరంలో పెళ్లి అయిన నాలుగు సంవత్సరాల కాపురం చేసి భార్యను వదిలేసినాడు. అప్పటినుండి తాగుడుకు, చెడు అలవాట్లకు అలవాటు పడి జల్సాలు తీర్చుకోవడానికి పందిరి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రమేష్, తిరుపతిరావు, దాసరి జంపయ్య, శివకృష్ణ లతో కలిసి ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, హైదరాబాద్, నెల్లూరు ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసినాడు. ఈ క్రమంలో కన్నా రేణుక, ఎడ్ల సంధ్య లు పరిచయం కాగా వారిద్దరితో ఒకరికి తెలవకుండా మరొకరితో కల్సి ఉండేవాడు. కన్నా రేణుకను తీసుకొని మహబూబాబాద్ కు వచ్చి బస్టాండ్ దగ్గర ఒక రూమ్ కిరాయికి తీసుకొని ఉంటూ రామచంద్రాపురం కాలనీ లో ఒక దొంగతనం చేసినాడు. ఆ తరువాత రూమ్ ఖాళీ చేసి ఈదులపూసపల్లి లో ఒక ఇల్లును కిరాయికి తీసుకొని అక్కడ రేణుకతో కలిసి ఇంటి ఎదురుగా ఉన్న ఇంటిలో దొంగతనం చేసినారు. ఆ తరువాత మహబూబాబాద్ లోని నందన గార్డెన్ దగ్గరలోని గోపాలపురం లో ఒక ఇంటిలో దొంగతనం చేసి వారిలో కొన్ని కేసముద్రం లోని ముత్తూట్ ఫైనాన్స్ మరియు మహబూబాబాద్ ముతూట్ ఫైనాన్సు లో కుదువపెట్టి డబ్బులు తీసుకొని వారి ఖర్చులకు వాడుకున్నారు. ఈ క్రమంలో ఎడ్ల సంధ్యకు కడుపు వస్తే ఆమెను పెండ్లి చేసుకున్నాడు. ఆ తరువాత హౌసింగ్ బోర్డు కాలోనీలో ఒక ఇంటిలో శివశంకర్ ఎడ్ల సంధ్య కు వరుసకు తమ్ముడైన ఎడ్లసుమన్ తో కలిసి ఒక దొంగతనం చేసినాడు. మళ్ళీ కొత్తగూడెం వెళ్లి అక్కడ ఒక బండి దొంగిలించుకొని దానిపై ఈ రోజు దొంగిలించిన బంగారు, వెండి వస్తువులను వరంగల్ లో అమ్ముటకు పోతుంటే పట్టుకోనైనది.

ఈ కేసులలో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సిఐ రమేష్, వారి సిబ్బందిని రివార్డ్ లతో ఎఎస్పీ చెన్నయ్య అభినందించారు.

# బీఎంఎస్ జెండా ఆవిష్కరణ చేసిన బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి నందకిషోర్ గుప్తా






**బీఎంఎస్ యూనియన్ సభ్యులకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తాం ఉపాధ్యక్షులు సయ్యద్**

న్యూస్:శంషాబాద్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ బీఎంఎస్ కార్ టాక్సీ యూనియన్ నూతనంగా ఎన్నికైన బీఎంఎస్ శంషాబాద్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో గురువారం జెండా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి నందకిషోర్ గుప్తా, బిఎంఎస్ రాష్ట్ర ఉప అధ్యక్షులు సయ్యద్ బిఎంఎస్ జెండా ఎగరవేసిన రాష్ట్ర కార్యదర్శి నందకిషోర్ గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎంఎస్ కార్ ట్యాక్సీ యూనియన్ లో ప్రతి ఒక్కరికి అందుబాటులో సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా నందకిషోర్ తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన బీఎంఎస్ శంషాబాద్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బీఎంఎస్ జెండా కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులుకు అందుబాటులో ఉంటూ మాకు సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర నాయకులకు మరియు యూనియన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను. కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యదర్శి ఎన్ . శ్రీనివాస్ గౌడ్,ఉప కార్యదర్శి గా యు .గిరిక్యాషియర్గా ఎం . బాలరాజ్,విజయ్ఆర్గనైజర్గ గా, కె. రాజు పి. లక్ష్మణ్ ఆర్. సురేష్ . దస్తగిరి,సలహాదారులు, ఈశ్వరయ్య,అంజయ్య,జి.కుమార్, తదితరులు పాల్గొన్నారులిబీఎంఎస్ జెండా ఆవిష్కరణ చేసిన బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి నందకిషోర్ గుప్తాలి బీఎంఎస్ యూనియన్ సభ్యులకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తాం ఉపాధ్యక్షులు సయ్యద్

**ప్రజా గొంతుక :రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆర్ఆర్ గౌడ్**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ బీఎంఎస్ కార్ టాక్సీ యూనియన్ నూతనంగా ఎన్నికైన బీఎంఎస్ శంషాబాద్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో గురువారం జెండా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి నందకిషోర్ గుప్తా, బిఎంఎస్ రాష్ట్ర ఉప అధ్యక్షులు సయ్యద్ బిఎంఎస్ జెండా ఎగరవేసిన రాష్ట్ర కార్యదర్శి నందకిషోర్ గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎంఎస్ కార్ ట్యాక్సీ యూనియన్ లో ప్రతి ఒక్కరికి అందుబాటులో సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా నందకిషోర్ తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన బీఎంఎస్ శంషాబాద్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బీఎంఎస్ జెండా కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులుకు అందుబాటులో ఉంటూ మాకు సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర నాయకులకు మరియు యూనియన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను. కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యదర్శి ఎన్ . శ్రీనివాస్ గౌడ్,ఉప కార్యదర్శి గా యు .గిరిక్యాషియర్గా ఎం . బాలరాజ్,విజయ్ఆర్గనైజర్గ గా, కె. రాజు పి. లక్ష్మణ్ ఆర్. సురేష్ . దస్తగిరి,సలహాదారులు, ఈశ్వరయ్య,అంజయ్య,జి.కుమార్, తదితరులు పాల్గొన్నారు

## 40 కాదు... 400 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

**- టీపీసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



పార్లమెంట్లో మోడీ మాట్లాడిన తీరుపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని టీపీసిసి సభ్యులు, మహబుబాబాద్ పార్లమెంట్ సీటు ఆశిస్తున్న అభ్యర్థి డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు.2014 ఎన్నికల్లో మోడీ కాంగ్రెస్ కు ఎం సీట్లు రావు అన్ననాడే 160 సీట్లు గెలుచుకుందని,ఇప్పుడు ఎన్నికలు కాంగ్రెస్ కు 40 సీట్లు అంటున్నాడని,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 40 కాదు 400 సీట్లు తప్పకుండా గెలుస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని మోడీ అంటున్నారని,ఎస్సీ,ఎస్టీ,బీసీ పేద ప్రజలను రిజ్వేషన్లకు దూరం చేస్తుంది మోడీ ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ హయాంలో పబ్లిక్ సెక్టార్లు పురుడుపోసుకున్నాయని కానీ నేడు మోడీ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్లను బడా బాబులకు అమ్మకానికి పెడుతూ దేశాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు.మోడీ ప్రభుత్వం ఆదాయం కన్నా ఖర్చులు ఎక్కువ చూపెడుతున్నరని,టాక్స్ లు ద్వారా వచ్చేది 10 రూపాయలు అయితే పబ్లిక్ సెక్టార్ లను అమ్మకాలకు పెడుతూ 15 రూపాయలు ఖర్చు పెడుతున్నారని దేశ,రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని నిగూఢ రహస్యంను గమనించాలని కోరారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఇచ్చి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేయాలని అన్నారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి లోకి తీసుకురావాలని అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రయత్నం చేస్తే అప్పటి ప్రతి పక్ష నేత వాజ్ పేయి ఎడ్ల బండి మీద పార్లమెంటుకు వచ్చి అభివృద్ధిని అపహస్యం చేశారని,నేడు డిజిటల్ ఇండియా అని చెప్తున్నా మోడీ ఈవీఎంలు ఏ పార్టీకి ఓటు వేసినా గానీ బిజెపి పార్టీకే పడేవిధంగా మాత్రమే డిజిటల్ ఇండియా రూపొందింది,కానీ అభివృద్ధిలో కాదని ఎద్దేవా చేశారు.ఏదేమైనా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చి అధికారం చేపట్టడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి...!



**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్,**

**కంగ్టి, ఫిబ్రవరి 08, ప్రజా గొంతుక న్యూస్ :-**

ప్రభుత్వ భూములు కాపాడాలని ప్రభుత్వ భూములను కబ్జాలకు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఆర్డిఓ వెంకటేష్ కు సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖేడ్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ అసైన్మెంట్ చెరువుశిఖం ఫారెస్ట్ దేవాదాయ భూములు రెవెన్యూ అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అన్యాక్రాంతమవుతున్నాయని అన్నారు. అనేకచోట్ల కబ్జాలు జరిగిన అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని అన్నారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వెంచర్లు వేసిన పట్టించుకునే నాధుడు లేదని అన్నారు. డివిజన్ పరిధిలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని కబ్జాలం తొలగించి బోర్డులు పాతాలని డిమాండ్ చేశారు. పేదలకు భూమి పంపిణీ చేయాలని, ఉండడానికి 60 గజాల ఇంటి స్థలం అడిగితే భూములు ఎక్కడున్నాయని అధికారులు ఎదురు ప్రశ్నిస్తారు.కానీ వందల ఎకరాల భూములు కబ్జాల గురవుతుంటే వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదని అన్నారు ప్రభుత్వ భూములు కాపాడాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములను రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని, కబ్జాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ వెంకటేష్ అన్నారు. సానుకూలంగా స్పందించి డివిజన్ పరిధిలోని తాహసిల్దార్లకు ఆదేశాలిచ్చి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబురావు మెషప్ప అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్షిరం తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం**

కేరళ ప్రభుత్వం పట్ల బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నిడమనూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని,ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందాని ఆయన అన్నారు. దేశానికే పరిపాలనలో ఆదర్శంగా ఉన్న కేరళ ప్రభుత్వంపై బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో మితిమీరిన రాజకీయ జోక్యం,వివక్ష చూపిస్తుందని,గతంలో కోవిడ్ విపత్తు వచ్చినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్న కేరళ ప్రభుత్వానికి రాష్ట్రానికి చేయాల్సిన సహాయ సహకారాలు అందించకుండా మొండి చేయి చూపిందని, అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆయన అన్నారు.కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తి విషయాలలో గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల,రాష్ట్రం లో ఆర్థిక సంక్షోభం సృష్టించి ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు, బిజెపి ఇతర ప్రభుత్వాల పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వ%శీ% మొండి వైఖరి ని దేశంలోని ప్రజాస్వామ్య వాదులు అందరూ వ్యతిరేకించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్,తోటపల్లి బాల నారాయణ, మెరుగు రాములు, ఆంజనేయులు,సైదులు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌల్ట్రీ లెజెండ్ ఎంపీ శేషయ్య 3 వ వర్ధంతి వేడుకలు



**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

పౌల్ట్రీ పితామహుడు, పౌల్ట్రీ లెజెండ్ మన్నవ పెద్ద శేషయ్య గారి 3 వ వర్ధంతి సందర్భంగా పౌల్ట్రీ రైతులు ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు నెలకొల్పిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి వెంకట రావు మాట్లాడుతూ... షాద్ నగర్ ప్రాంతం చటాన్ పల్లి గ్రామ శివారులో 1980 లో సుమారు 120 ఎకరాలలో 100 కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి అనేక కుటుంబాలలో వెలుగుని నింపిన మహానుభావుడు. తన జీవితాన్నే కోళ్ల రైతుల సంక్షేమం కోసం ఉపయోగించిన మహోన్నత వ్యక్తి అన్నారు.ఎంపి శేషయ్య కుమారుడు, రత్నం పౌల్ట్రీ అధినేత మన్నవ శరత్ మాట్లాడుతూ మా నాన్న నీతి నిజాయితీలతో, రైతుల సంక్షేమ, పౌల్ట్రీ అభివృధి కొరకు నిత్యం పనిచేశారు. ఆయన లక్ష్యం, ఆశయాల కోసం నేను కూడా ఆయన అడుగు జాడల్లో నడవాలని ఆయన చనిపోయిన రోజు నిర్ణ ఇంచుకున్నాను. ఆయనను ఆదరించినట్లే నన్ను కూడా ఆదరించి ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఓ-ఆపరేటివ్ చైర్మన్ రజావరప్రసద్, పౌల్ట్రీ రైతులు పాతూరి సత్యనారాయణ, వసంత రావు , మలినేని సాంబశివరావు, మలినేని శ్రీను, మక్కపాటి మల్లేశ్వర రావు, సతీష్, నాగేశ్వర రావు, రాజేంద్ర ప్రసాద్, పాతూరి రఘు, కృష్ణ రావు, సురేష్, కుకుట్ల సత్యనారాయణ, సంజీవ రావు, ప్రభాకర్, కోటేశ్వర రావు, వెంకట రావు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలి









**ఆర్కే5 యాక్టింగ్ గని.మేనేజర్ శివయ్య**

**ప్రజా గొంతుక న్యూస్.**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఆర్కే 5 ఇంక్లైన్ గని ప్రాంగణంలో యాక్టింగ్ మేనేజర్ శివయ్య ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం గురువారం నిర్వహించారు,ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంటల్ అధికారి గోపాల్ సింగ్ మాట్లాడుతూ...

సింగరేణి ప్రగతి కోసం, నిర్దేశిత లక్ష్యాలు అధిగమించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని.. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించడానికి యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని కార్మికులకు, అధికారులకు సూచించారు.ఈ.కార్యక్రమంలోఅమర్నాథ్,మల్లయ్య కిరణ్,వెంకటేశ్వర్ రెడ్డి గని అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



ప్రజా గొంతుక పిబ్రవరి 8 నారాయణఖేడ్

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం బచేపల్లి గ్రామానికి చెందిన అనుకంపేట లావణ్య భర్త ప్రమాదవశాత్తు ఇటీవల మరణించినదున. వారి భార్య లావణ్య మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ గారు ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు.వారు మాట్లాడుతూ ఇలాటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు. మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ సాయిలు, నాయకులు ఉన్నారు.

## మేలైన శిక్షణ భవితకు భరోసా

మనోహరాబాద్

8ఫిబ్రవరి(ప్రజా గొంతుక):



మేలైన శిక్షణతో భవితకు భరోసా లభిస్తుందనే ఉద్దేశ్యంతో అభయ ఫౌండేషన్ వారు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో అభయ ఫౌండేషన్ అధినేత బాలచందర్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ నేర్పడానికి గురువారం టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది.గ్రామాలు స్వాలంబన సాధించడమే తమ లక్ష్యమని,వేలాది మంది యువతులు,మహిళలకు శిక్షణనిస్తున్నామని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచందర్ అన్నారు.అభయ ఫౌండేషన్ ద్వారా డ్రైవింగ్,బ్యూటీషియన్,టైలరింగ్ నేర్పించి, మహిళలకు అండగా నిలిచేందుకు గ్రామంలో టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని,అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,టైలరింగ్ కోచ్ అనిత,గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## బోరంచ సంగమేశ్వర దేవాలయం లో నేడు మాఘ అమావాస్య నది పున్యస్నానలు




ప్రజా గొంతుక పిబ్రవరి 8 నారాయణఖేడ్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలంలోని బోరంచ గ్రామంలో శ్రీ సంగమేశ్వర దేవాలయం నందు మాఘ మాస నది పున్యస్నానలు 09-02-2024 శుక్రవారం రోజున నిర్వహిస్తున్నట్లు దేవాలయం నిర్వాహకులు తెలిపారు గురువారం రాత్రి ఖేడ్ ప్రాంతం భజన భక్తులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు గ్రామస్థులు గురువారం రాత్రి నుండి ఉదయం వరకు భజన కార్యక్రమాం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ దేవస్థానం మంజీర నది ఒడ్డున వెలసింది.ఈ నది ఉత్తరం నుండి దక్షిణానికి ప్రవహిస్తుంది సంగమేశ్వర దేవాలయం మంజీర నది లో స్నానాలు ఆచరించినాచో భక్తులకు శుభము కలుగును.కావున ఇట్టి కార్యక్రమాన్ని చుట్టూ ప్రక్కల ప్రాంతం ప్రజలు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు గ్రామస్థులు యువత యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాగలరనీ బోరంచ గ్రామా పెద్దలు గ్రామస్తులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ కేశవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

ప్రజా గొంతుక గద్వాల టౌన్:




గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్. కేశవ్ గురువారం తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా జర్నలిస్టులు ఆయన నివాసానికి చేరుకొని పూలబొకే, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తులో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కాశపోగు జాన్, రామన్ గౌడ్, రాఘవ గౌడ్, సుగంధర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల తో మహిళలపై పెరుగుతున్న నేరాలు

### మునుగోడు తరహాలో బెల్టు షాపులను ఎత్తివేయాలి.

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నల్లగొండ

విచ్చలవిడి మద్యంతో జిల్లాలో నేరాలు పెరిగిపోతున్నాయని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి డిమాండ్ చేశారు.

గురువారం మిర్యాలగూడ యుతు కార్యాలయంలో "విచ్చలవిడి బెల్టు షాపులు-పెరుగుతున్న నేరాలు" అనే అంశంపై ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ నూతన ఆదాయ మార్గాలను సృష్టించాల్సిన పాలకులు మద్యాన్ని ఆధారంగా చేసుకొని మద్యం పైన వచ్చే ఆదాయం ఆధారంగా ప్రభుత్వాలు నడపడం అనేది దుర్మార్గమన్నారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన విచ్చలవిడి బెల్ట్ షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పసిపిల్లల నుండి మొదలుకొని పండు ముసలి వరకు 'మధ్యమనే' వ్యసనానికి లోనై మహిళలపై ఆకృత్యాలకు పాల్పడుతున్నారని వారన్నారు. విచ్చలవిడి మద్యం అమ్మకాల ద్వారానే మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని వారన్నారు. మునుగోడు నియోజకవర్గం లో బెల్టు షాపు లేని వ్యవస్థను అక్కడ ఎమ్మెల్యే తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. మునుగోడు తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బెల్ట్ షాప్ నిషేధిత పాలసీని తీసుకొచ్చిఎత్తివేయాలని కోరారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారికి వాస్తవంగా ఎలాంటి ఉపాధి అవకాశాలు లేనట్లయితే అలాంటి వారికి ప్రభుత్వం మరో మార్గం ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకునే విధంగా వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బెల్ట్ షాపులో ఎత్తివేత కోసం జిల్లావ్యాప్తంగా కార్యాచరణ చేపట్టి బెల్ట్ షాపుల నిషేధిత ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని వారన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి అధ్యక్షతన




రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.హెచ్ఎం అరుణకుమార నాగమణి బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవితటీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సభ్యురాలు మట్టమ్మ సీనియర్ నాయకురాలు గాద పద్మఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధనజిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి జిల్లా కమిటీ సభ్యురాలుపూలమ్మజిల్లా కమిటీ సభ్యురాలు శాంతమ్మటౌన్ అధ్యక్షురాలు ఊర్మిళహుస్సేన్కృష్ణవేణిసరిత మంగ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణి

ప్రజా గొంతుక గద్వాల టౌన్............

హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల యందు పదవ తరగతి విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎగ్జామ్ ప్యాడ్ ,పౌచ్ అందజేశారు. అలాగే గద్వాల, ధరూరు, కేటీ దొడ్డి మండలంతో 725 మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఎగ్జామ్ ప్యాడ్, పెన్ను, పౌచ్ తదితర మెటీరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్న సింహా రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ లు కొండారెడ్డి, సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ ఇతర సామాగ్రి అందజేయడం పట్ల అభినందించారు. మల్దకల్ పాఠశాలలో చదివిన రత్నసింహారెడ్డి విద్యార్థులకు ఇంకా అండగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా రత్నసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు మా ట్రస్టు తరఫున మా వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా మార్చ్ 18 నుండి టెన్త్ ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతున్నాయి కాబట్టి విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని అత్యధికంగా ఉత్తీర్ణత శాతం తీసుకురావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జి హెచ్ఎం అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ట్రస్టు తరఫున సహాయం చేసిన ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్న సింహా రెడ్డి ని, ట్రస్టు ట్రెజరర్ కృష్ణవర్ధన్ రెడ్డి ని ట్రస్ట్ఆర్గనైజింగ్ సెక్రటరీ



కొంకతి శ్రీకాంత్ ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోసీమల రత్న సింహా రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, కొంకతి శ్రీకాంత్, రామిరెడ్డి ,అశోక్ కుమార్ రెడ్డి, విష్ణు ఆచారి, వెంకటేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దేశములోని విప్లవకారులు ఏకమవ్వాలి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని.ఈ తరుణంలో విప్లవకారులంతా ఐక్యమై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా నాయకులు నూపా భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం నాడు ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా,సీపీఐ ఎంఎల్ ఆర్ఐ,పిసిసి,సిపిఐ ఎంఎల్,పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరప నున్నామని ఆయన పేర్కొన్నారు,పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం, నిర్మాణం,ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని, వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని,మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించటం వల్ల ప్రజలకు దూరమవుతున్నారని మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితుల కనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటాయని అందుకోసమే మార్చి మూడు,నాలుగు,ఐదు తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకుని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని ఆయన తెలిపారు.దేశంలో పాలకులు అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా మనం పోరాడాలని అన్నారు.పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి ,యువజన వ్యతిరేక,మహిళా వ్యతిరేక





విధానాలపై ప్రజా పోరాటాలకు సిద్ధమవ్వాలని అన్నారు.దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నల్ల చట్టాలను కార్మిక కోడ్ లను తీసుకువచ్చి శ్రమజీవుల హక్కులను కాలరాస్తుందని సంపాదను సృష్టించే కష్టజీవులకు తిండి లేకుండా చేస్తుందని ఈ విధానాలపై ఫిబ్రవరి 16 న కార్మిక రైతాంగ సమ్మె జరగనుందని, ఈ సమ్మెను కార్మిక, కర్షక లోకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్,డివిజన్,మండలనాయకులు కల్లూరి పద్మ,నూపా సరోజినీ,నకిరకంటి నాగేశ్వరరావు,ఓరుగంటి శ్రీను,వెలకం కన్నారావు,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్

ప్రజా గొంతుక గద్వాల టౌన్............



జిల్లా లో ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు.

గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు పదవ తరగతి విద్యా బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ , పర్యవేక్షణ, తదితర అంశాలపై ఇన్చార్జి డిఈఓ, ఎంఈఓ లు, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలు ఉన్న పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, ఫలితాలు వంద శాతం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారిగా పాఠశాలలు ఏ స్థాయిల్లో ఉన్నాయని, పదవ వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగు పరచడానికి అవలంబిస్తున్న పద్ధతులు, స్లిప్ టెస్ట్ లు ఎన్ని పెట్టారు, ఎంతమంది హాజరయ్యారు, వారికి వచ్చిన మార్కులు ఎన్ని, స్కూలు వారిగా మండలాల వారిగా లిస్ట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, ముఖ్యమైన పాఠ్యాంశాల పై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా సబ్జెక్టులలో విద్యార్థుల బోధన విషయంలో సబ్జెక్టు టీచర్ల పాత్ర కీలకమన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. సబ్జెక్టు టీచర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో టీం గా పనిచేస్తే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు.

ఈ సమావేశంలో డి.ఈ.ఓ ఇంచార్జ్ ఇందిర, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఎస్తేర్ రాణి, మండల విద్యాధికారులు ,సెక్టార్ ఆఫీసర్లు, , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి



ప్రజా గొంతుక గద్వాల టౌన్...............

జిల్లా లో నాలుగవ తరగతి పూర్తి చేసి ఐదవ తరగతి గురు కుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సకాలం లో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లో అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా గురుకుల కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11న టిజి సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని , జిల్లా లో గురుకుల ప్రవేశ పరీక్ష రాసే 4172 విద్యార్థుల కోసం 12 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. టిజి సెట్ పరీక్షల ఫిబ్రవరి 11న ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష వ్రాసిన వారు మెరిట్ ఆధారంగా, తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, మహాత్మ జ్యోతి బాపు లే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతాయని అయన తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రఘు , గురుకులాల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న 15రోజుల్లో 15 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ...

త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్ అదనంగా 60 ఖాళీలు...

సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి



**ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి**

రానున్న 15రోజుల్లో 15 వేల పోలీసుల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చెప్పారు.

60 కొత్త ఖాళీలతో గ్రూప్ -1 నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు.

రాష్ట్రంలోని 30 లక్షల నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోసం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.పదేండ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురై వ్యవస్థపై విశ్వాసం కోల్పోయిన 32 లక్షల మంది నిరుద్యోగుల్లో విశ్వాసం నింపేందుకు తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు.సింగరేణిలో 441 మందికి హైదరాబాద్ లోని డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క,

మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 412 మందికి కారుణ్య నియామక పత్రాలు, 29 మందికి ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారు. వీరిలో బదిలీ వర్కర్లు, జూనియర్ అసిస్టెంట్లు, మోటారు మెకానిక్‌లు ఉన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా, అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నియామకాల పత్రాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు తెలంగాణ సాదనలో వైఫల్యం చెందినా కార్మికులు రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు.

కేంద్రం కూడా సింగరేణి సంస్థకు అనేక అడ్డంకులు సృష్టించిందన్నారు.

గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి వుందని ఆయన వ్యాఖ్యానించారు.

పదేళ్ల అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘానికి సింగరేణి ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సిఎం అన్నారు.సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఇటీవలే తాను ఆదేశించినట్లుగా సీఎం స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. కారుణ్య నియామకాల వయస్సు సడలింపు అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంత కుమారి, సింగరేణి కార్మిక సంఘాల నాయకులతో పాటు, పలువురు పాల్గొన్నారు.

# 10 11వ తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ ని జయప్రదం చేయండి




ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

ఫిబ్రవరి 10, 11 తేదీలలో నల్గొండ లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్

స్థానిక పెద్దవూర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యార్థినీలపై జరిగే దాడులను అరికట్టేందుకు అన్ని రంగాల్లోనూ విద్యార్థినీలు మహిళలు రక్షణ లేకుండా పోయిందన్నారు ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చినా అధికార పార్టీలకు చుట్టాలుగా మారుతున్నాయి తప్ప విద్యార్థులకు మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారు.అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు దోసపాటి నవీన్ కావ్య, భవ్య, అంజలి, సునీత, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్




ప్రజా గొంతుక/ కేసముద్రం /ఫిబ్రవరి/8

కేసముద్రం స్టేషన్ బ్రహ్మంగారి తండా కు చెందిన భారాస యూత్ నాయకులు బాధవత్ గణేష్ నాయక్ గారి కూతురు ప్రథమ జన్మదిన వేడుకకు హాజరై కేక్ కట్ చేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి నీలం దుర్గేష్, గుగులోత్ వీరు నాయక్, జటోత్ హరి నాయక్, సట్ల వెంకన్న, యాకయ్య, రవీందర్ రెడ్డి, బానోత్ వెంకన్న నాయక్, మండల %ు% గ్రామ భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

# మరణించిన కుటుంబానికి బియ్యం పంపిణీ

## -చింత బ్రాండినా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చింత ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం
## -25 కేజీల బియ్యం పంపిణీ

వరంగల్, ఫిబ్రవరి 08

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పెద్ద పెండ్యాల లో మంద భాస్కర్ తండ్రి కొమురయ్య మరణించగా సోమవారం జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమం జరగనుండగా చింత బ్రాండినా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చింత ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం గురువారం గ్యాదె నవీన్, కన్నాల రవికుమార్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చి వారికి 25 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. చింత ప్రవీణ్ కుమార్ "ఎన్ఆర్ఐ" చింత బ్లాండిన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రానున్న రోజుల్లో చింత ప్రవీణ్ కుమార్ "ఎన్ఆర్ఐ" కాంగ్రెస్ పార్టీ తరఫున పార్లమెంట్ ఎన్నికలలో విజయ దుంధిబి మోగించే దిశగా ఉన్నారని అన్నారు. ఎన్నికలలో తనను గెలిపిస్తే, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటనని తెలిపారని అన్నారు. ఈ



కార్యక్రమంలో హనుమకొండ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట పై నిలబడే సీఎం రేవంత్ రెడ్డి

మరో రెండు పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు ఇచ్చిన గ్యారెంటీ పథకాలలో భాగంగా ఇదివరకే రెండు పథకాలు అమలు జరిగాయని,మరో రెండు గ్యారెంటీపథకాలను 500 కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. భువనగిరి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగర వేయడమే లక్ష్యంగా కార్యకర్తలు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# రాబోయే వేసవి కాలంలో గ్రామపంచాయతీలలో నీటి కొరత లేకుండా చూడాలి



ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి

పెద్ద వంగర ఫిబ్రవరి 8(ప్రజా గొంతుక )

పెద్ద వంగర మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా నియమించబడిన గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగినది. రాబోయే వేసవి కాలంలో గ్రామపంచాయతీలలో నీటి కొరత లేకుండా చూడాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులను కోరడం జరిగినది.అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ మహేందర్,మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ,ఏఈపిఆర్ దయాకర్,మిషన్ భగీరథ ఏఈ యాకుబ్ పాషా,ఇరిగేషన్ ఏఈ స్వాతి,లక్ష్మి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విజయకుమార్,కళాధర్,శేషవల్లి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఫైనల్ పోటీని ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




ప్రజా గొంతుక వనపర్తి జిల్లా .....

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రం లోని చేసే అభివృద్ధి పనులు శాశ్వతంగా మిగిలిపోతాయి ఆయన అన్నారు చౌడేశ్వరి జాతర సందర్భంగా క్రికెట్ ఫైనల్ పోటీని ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చౌడేశ్వరి జాతర సందర్భంగా పెబ్బేర్ పి.జె.పి గ్రౌండ్ నందహనుమాన్ అండ్ అజాద్ యూత్ ఆధ్వర్యములో పెబ్బేర్ప్రీమియర్లీగ్14క్రికెట్ఫైనల్పోటీనిమాజీమంత్రిప్రారంభించిబ్యాటింగ్చేసిక్రీడాకారులనుఉత్సాహపరిచారునాయకులు,నిర్వాహకులు,క్రీడాకారులుమాట్లాడుతూనిరంజన్రెడ్డిఎంతోకష్టపడిఇరిగేషన్శాఖఅధికారులుతోమాట్లాడిపెబ్బేర్పట్టణానికితలమానికంగా పి.జె.పి గ్రౌండ్ ఏర్పాటు చేశారు అని వారు కృత్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఛైర్మెన్, వైస్ చైర్మన్ కర్రేస్వామి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ గౌనీ. బుచ్చిరెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్జగన్నాథం మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టి సాధించారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.అర్ తో ప్రత్యేకంగా మాట్లాడి ఈ గ్రౌండ్ సాధించడం జరిగిందని అన్నారు. పదవులు శాశ్వతంకాదనిమనంచేసేపనులేశాశ్వతంగామిగిలిపోతాయి అని అన్నారు.ఈ గ్రౌండ్ అభివృద్ధి పరచే బాధ్యతమునిసిపల్పాలకవర్గంతీసుకోవాలనిఅన్నారు.మీరుచేయబోయేఅభివృద్ధిఈకార్యక్రమాలకునాతోడుపాటుఉంటుందనిఅన్నారు.ఈకార్యక్రమములోవనం.రాములుయాదవ్,దిలీప్రెడ్డికౌన్సిలర్స్అక్కమ్మ,గుడిసె.పద్మ,సుమతి,పార్వతమ్మ,ఎల్లారెడ్డి,రామకృష్ణ,నాయకులురాజశేఖర్,గోల్డ్.బాలస్వామి,విశ్వనాథం,శంకర్ నాయుడు,మేకల.ఎల్లయ్య, మీడియా కన్వీనర్

# చౌడాపూర్ మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో షబే-ఏ-మిరాజ్






ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల కేంద్రంలో జామియా మస్జిద్ లో ఘనంగా భక్తిశ్రద్ధలతో ముస్లింలు షబే-ఏ-మిరాజ్ బుధవారం రాత్రి జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మసీదుల్లో సామూహికంగా ఇషా నమాజ్, ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిమ్స్ సోదరులు రాత్రి మసీదుల్లో ప్రత్యేక నఫీల్ నమాజులు చేస్తూ, ప్రత్యేక దువాలు, తహజ్జుద్ నమాజులు చేస్తూ గడిపారు. మసీదులో విద్యుత్ దీపాలతో అలంకరించరు. మసీదుల్లో తెల్లవారు వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో మత పెద్ద గురువు ములిసాబ్, మస్జిద్ సదర్ సబ్ సలీం,ఉప సదర్ మహమూద్,ముస్లిం సోదరులుతదితరులు పాల్గొనడం జరిగింది.


# రాష్ట్ర స్థాయికి ఎంపికైన కేజిబివి విద్యార్థిని కీర్తన

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్



తరిగొప్పుల కేజీబీవీ విద్యార్థిని రాష్ట్రస్థాయి పరుగు పందెంకు ఎంపికైనట్లు తరిగొప్పుల మండల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రజిత అన్నారు. జనగామ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన రన్నింగ్ పోటీలకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న భూక్యా కీర్తన 400 మీటర్ల పరుగుపందెం లో మొదటి స్థానంలో గెలుపొంది. ఈనెల 10న కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. వారికి సహకరించిన పి.ఈ.టీ స్వరూప ఉపాధ్యాయులు విద్యార్థులు కీర్తన ను అభినందించారు.

## బాల్క సుమన్ మతిస్థిమితం లేక మాట్లాడుతున్నాడు.



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలి కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకులు తోటమళ్ళ వరప్రసాద్ సీఎం రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండించారు. తోటమళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని. బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడితే మంచిదని,రేవంత్ రెడ్డి పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని అనుచితి వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

## తడ్కల్ గృహ జ్యోతి పథకం కోసం వివరాలు ఇవ్వండి

కంగ్టి, ఫిబ్రవరి 08, ప్రజా గొంతుక న్యూస్ :-



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకం కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్ ఇవ్వాలని లైన్‌మెన్ విష్ణు పటేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తడ్కల్ విద్యుత్ ఉప కేంద్రంలో ఈనెల 15 వరకు ఇవ్వాలని సూచించారు. వివరాలు ఇవ్వని వారికి ఉచిత విద్యుత్ పథకం వర్తించదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకంలో భాగంగా వివరాలు ఇవ్వాలని కోరారు.

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా బిట్రగుంట క్రాంతి కుమార్





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా చర్ల కు చెందిన బిట్రగుంట క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కొత్తగూడెం భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులైనందుకు సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా గతంలో జిల్లా ఉపాధ్యక్షులుగా , భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్గా పనిచేశానని, నాపై నమ్మకం ఉంచి నన్ను ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పెద్ద సంఖ్యలో బిసి లు పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా పనిచేస్తానని , పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేసి రాబోయే ఎన్నికల్లో మహబూబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.


## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

ప్రజా గొంతుక/ జనగామ



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హనుమంతపూర్ పాఠశాల విద్యార్థి బి జగదీష్ ఎంపికైనట్లు హెచ్ ఎం శ్రీనివాస్, పిఈటి శ్రీదేవి అన్నారు. జనగామ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో జగదీష్ ఎంపికైనట్లు తెలియజేశారు. ఈనెల 10న కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా..!





### కాంగ్రెస్ పార్టీ రెండు గ్రామ శాఖల అధ్యక్షుల ఎన్నిక

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామబచ్చన్నపేట మండలం జనగామ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్,గ్రామంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా చల్లా సంతోష్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల శివ, సుందు రవి,జనరల్ సెక్రటరీగా ఎర్రోళ్ల నర్సింలు,సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కాయిత గణేష్ ఉపాధ్యక్షులుగా గిద్యాల కర్ణాకర్ , బండి అశోక్ జనరల్ సెక్రెటరీగా బండారి నరేష్ సెక్రటరీగా ముస్త్యాల రాజు నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మహిళ గ్రామ శాఖ అధ్యక్షులుగా పోలోజు అర్చన ఉపాధ్యక్షులుగా చింతకాయల అనూష, తుప్పుడు లక్ష్మి , జనరల్ సెక్రటరీగా బండకింది కావ్య,నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులుగా కుక్కల రాములు, ఉపాధ్యక్షులుగా మామిడాల కనకయ్య, ఎస్.కె అక్బార్, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య ను తదితరులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు అల్వాల ఎల్లయ్య, జంగిటి



విద్యనాథ్ , నిడిగొండ శ్రీనివాస్, నల్లగొని బాలకిషన్ గౌడ్,వంచ వెంకట్ రెడ్డి ,ఎండి మసూద్, ఆరుగొండ పరుశరాములు, నూకల బాల్రెడ్డి, బొమ్మల వేణు వందన, రామిని మధుమోహన్, బండకింది హరిబాబు, జిల్లాల దయాకర్ రెడ్డి, జ్యోతి భాస్కర్, క్రాంతి కుమార్, గార్లపాటిమహిపాల్ రెడ్డి ,ఈదులకంటి వెంకట్ రెడ్డి మాహాత్మ చారి, చెరుకూరు శ్రీనివాస్, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్.వైస్ చైర్మన్ కి కాంగ్రెస్ నాయకుల సన్మానం

అవిశ్వాసం విరిగి. కాంగ్రెస్ ఖతాలోకి వచ్చిన సందర్భంగా

ప్రజా గొంతుక న్యూస్.







క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం వీగిపోయి, క్యాతనపల్లి మున్సిపాలిటీని కాంగ్రెస్ హస్తగతం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో చైర్మన్ జంగం కల ,వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి కౌన్సిలర్లకు ఘన సన్మానం చేసినారు

వివేక్ వెంకటస్వామి చొరవతో సింగరేణిలో స్థానికులకే 80% ఉద్యోగాలు

ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం

చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి కృషి ఫలించి సింగరేణి ఉద్యోగాలలో స్థానికులకే 80% రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ%శీ% మరియు సింగరేణిలో 441 కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్,నీలం శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు సంఘ బుచ్చయ్య,మేకల శ్రీనివాస్,భూమేష్, మా%శీ%త్ రవి,ఆకుల రాజయ్య,పలిగిరి కనకరాజు,బత్తుల వేణు,నక్క శ్రీనివాస్, మారేపెల్లి రాజయ్య,సురేష్,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లాడెన్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుధాకర్, కనకయ్య,రామ్ సాయి, నవీన్, కనకం వెంకటేశ్వర్లు, కుర్మ సుగుణాకర్, ఆకుల స్వామి, కుర్మ సురేందర్, చంద్రయ్య, శివ,బైరి మల్లేష్ మరియు మహిళా నాయకురాలు పుష్ప, కల్పన, సృజన,కమల,సునీత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వివక్షను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా....




వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ వివక్షను నిర్వహిస్తూ కేరళ సిపిఎం ప్రభుత్వం ముఖ్యమంత్రి పెండ్లి విజయం ఈరోజు ఢిల్లీలో ధర్నా చేస్తున్నారు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మద్దతుగా వెళ్తున్నారు దీనికి మద్దతుగా కేంద్ర ప్రభుత్వ వివక్షను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ నవ కేరళ కోసం ప్రయత్నిస్తుంటే కేంద్రం అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తుంది పన్ను ఆదాయం ఉత్పత్తి విషయాలను రాష్ట్ర మంచి ఫలితాలు సాధిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడింది ఈ సంక్షోభం కేరళ ప్రభుత్వం చేతులు కట్టేసింది తప్పుడు విధానాలను వ్యతిరేకించి ప్రజల పక్షాన ఉండాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షం రాష్ట్రం పై దాడి చేస్తుంది 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేరళ తన రాబడిలో మూడు శాతం వరకు 2021 22 నుండి కేంద్రం కేరళ రుణ పరిమితిని తగ్గించింది ఫలితంగా 2023 24 సంవత్సరంలో 6, కోట్లు తగ్గిపోయాయి స్వతంత్ర సమస్త నిర్దిష్ట మౌలిక సదుపాయాల కోసం తీసుకున్న 6000 కోట్లు తీసుకుంటే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వ రుణ పరిమితి పరిధిలోకి తెచ్చి రుణాన్ని కుదించింది పన్ను వనరుల్లో రాష్ట్రానికి రావలసిన వాటా కేంద్రం తగ్గించింది ప్రతి బిల్లుకు గవర్నర్ ఆటంకపరుస్తున్నది బిజెపి నాయకురాలుగా నాయకులు వివరిస్తున్నారు బిజెపి ప్రభుత్వం కేరళ పై వివక్షపూరితంగా వ్యవహరిస్తుంది కేరళలో ఉపాధి కూలీలకు రోజు కూలి 764 రూపాయలు కాగా నిర్మాణ రంగంలో 852 ఇస్తుంది అందరికీ సామాజిక భద్రత ఉంది వ్యవసాయ కార్మికులకు ఇతర పేదలకు పెన్షన్ ఇస్తుంది ఉపాధి కూలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది పట్టణాలకు పనిని విస్తరించింది 14 రకాల సరుకులు కంట్రోల్ షాప్ ల ద్వారా ఇస్తున్నారు కేరళలో నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందిస్తున్నది కేరళలో ఏడు సంవత్సరాల లో రెండు లక్షల 34, 567 కుటుంబాలకు భూపట్టాలు పంచింది 3 లక్షల కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చింది భారతదేశంలోని రాజ్యాంగం చెప్పిన సమాఖ్య వ్యవస్థకు తూర్పు పొడుస్తున్నది కేంద్ర ప్రభుత్వం సెక్యులర్ స్టేట్ లౌకిక రాజ్యం కాకుండా మత తత్వ రాజ్యాంగ మార్చాలని కుట్రలు పన్నుతున్నది దీనికి వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ఢిల్లీలో చేస్తున్న నిరసనకు మద్దతుగా బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు వనపర్తి లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మదన్ జిల్లా నాయకులు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు జి రాబర్ట్ ఏ రమేష్ విజయకుమార్ నాయకులు రవి డి కుర్మయ్య బాల పేరు కెవిపిఎస్ జిల్లా నాయకులు డివైఎఫ్ఐ నాయకులు బాల పేరు పురుషోత్తం కుమార్ మన్యం తదితరులు పాల్గొన్నారు

### మాఘ అమావాస్య సందర్భంగా

# ఏడుపాయల్లో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేయాలి

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్



స్నానాలు చేసే వద్ద గజ ఈతగాలను ఏర్పాటు చేయాలి .అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాఘ అమావాస్య సందర్భంగా మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవాని దేవస్థానం కు వేలాదిగా స్నానాలకు భక్తులు రానున్న దృష్ట్యా జిల్లా అధికారులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లను నిర్వహించాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే మాఘ అమావాస్యను పురస్కరించుకోని పలు సూచనలను జారీ చేశారు. అదే విధంగా పోలీస్ శాఖ అప్రమత్తతో ఉండి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బీసీల ఐక్యత కోసం కలిసి కలిసి పని చేద్దాం









బీసీ సమాజ్ జర్నలిస్ట్ సంఘం షాద్నగర్ కన్వీనర్ గా బాలు ముదిరాజ్ నియామకం.
హాజరైన రాష్ట్ర అధ్యక్షులు, సంఘం సూర్యరావు
ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు.

**రంగారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 08:ప్రజా గొంతుక న్యూస్**

షాద్ నగర్ :బీసీల ఐక్యత,సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టే ప్రతి కార్యక్రమంలో నిబద్ధతతో తోటి బీసీ సమాజ్ జర్నలిస్ట్ సంఘం పటిష్టతకై కృషి చేయాలని సూచించారు బిసి.సమాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తాలూకా బిసి.సమాజ్ జర్నలిస్ట్ సంఘం కన్వీనర్ గా యంగ్ అండ్ డైనమిక్ జర్నలిస్ట్ బాలు సూరమోని ముదిరాజ్ ని నియమించారు.గురువారం నియోజకవర్గం బిసి సమాజ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి బిసి.సమాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆశన్న,శ్రీనివాస్ సాగర,రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం హాజరయ్యారు.ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆశన్న ముదిరాజ్ లతో కలసి నియామక పత్రాన్ని ఈమెరకు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు మాట్లాడుతూ,,బిసి. సమాజ్ కార్యక్రమాలకు చెందిన అన్ని విభాగాలలో అందరితో కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.జనాభాలో 70 శాతం ఉన్న బీసీల సంక్షేమమే లక్ష్యంగా అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో బిసి అభ్యర్థినే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.బీసీలు రాజ్యాధికారమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి.సమాజ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సగర,ఉమ్మడి మహాబూబ్ నగర్ జిల్లా మీడియా అధ్యక్షులు ఆశన్న,రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం ముదిరాజ్,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కో కన్వీనర్ సత్యం సాగర, జర్నలిస్టులు యాదయ్య,శ్రీశైలం, జక్కుల శ్రీహరి రాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైటింగ్ పొట్టి పరీక్షలో ప్రతిభ కనపర్చిన రాయికల్ విద్యార్థి ఆదితి

హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి తండ్రి
ఈద్గాన్ పల్లి ఆశన్న గౌడ్
షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



పరిగి బ్రాంచ్ బ్రిలియంట్ స్కూల్ రైడింగ్ పోటీ పరీక్షలో వివిధ ప్రాంతాలకూ చెందిన బ్రిలియం స్కూల్ నుండి రైటింగ్ పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచ్ లు షాద్ నగర్ , హైదరాబాద్, పరిగి, వికారాబాద్ ప్రాంతానికి చెందిన బ్రాంచ్ ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ బ్రాంచ్ విద్యార్థిని రైటింగ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచారు.విద్యార్థి ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ గ్రామాన్నికి చెందిన ఈద్గన్ పల్లి ఆశన్న గౌడ్ , గాయత్రీ గార్ల కుమార్తె ఆదితి ప్రియ మొదటి బహుమతి గెలవడం సంతోషకరమైన విషయమని స్కూల్ యాజమాన్యం తెలిపింది.దీని పట్ల హర్షం వ్యక్తం చేసిన షాద్ నగర్ బ్రాంచ్ స్కూల్ యాజమాన్యం , కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## జంతువులను సంరక్షించడం మన బాధ్యత





ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఉండాలని జంతువులను సంరక్షించడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అన్నారు.

గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతువుల పట్ల ప్రజల సాన్నిహిత్యం ,జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై ముద్రించిన పోస్టర్ ,కరపత్రమును జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల సానుభూతితో వ్యవహరించాలన్నారు. వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలి. వాటికి ఆహారం త్రాగునీరు అందించాలి, వాటిని హింసకు గురి చేయరాదన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలువేఇంచాలని, ఎట్టి పరిస్థితులలోను వాటిని నిర్దయగా బయటకు వదలరాదని, కుక్క కాటుకు గురికాకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు జంతు హింస చేయరాదని, జంతువుల పట్ల కరుణతో ఉండి వాటిని సంరక్షించాలన్నారుకలెక్టర్ గారితో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ(బి. ఏ. సి ) మెంబర్ గా ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య నియామకం.

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 8 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:








తెలంగాణ శాసన సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు.బుధవారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా నియమించారు. వీరితో పాటు చైర్మన్ గా గడ్డం ప్రసాద్ మిగతా తొమ్మిది మంది ని శాసన సభ వ్యవహారల సలహా కమిటీ సభ్యులు గా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని,మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గని,పొన్నం ప్రభాకర్ ని,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని,కడియం శ్రీహరి ని,అక్బరుద్దీన్ ఓవైసీ ని,కునమనేని సాంబశివ రావ్ లను సభ్యులుగా నియమించారు.ఇందుకు గాను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏడుపాయల్లో మగ అమావాస్య పుణ్యస్నలకుసర్వం సిద్ధం



పాపన్నపెట ప్రజా గొంతుక న్యూస్

దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగం స్థలిగా వినుతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత ఆలయం. చుట్టూ ఆధ్యాత్మిక వాతావరణం, పచ్చని చెట్లు, బండరాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు, ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నమనిపించే అనుభూతి.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో నెలకొనే వాతావరణం. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ఉన్న పుణ్యక్షేత్రం. జంటనగరాల వాసులు పొరుగు రాష్ట్రాల వారిని సైతం ఆకర్షిస్తున్న పర్యాటక కేంద్రం. ఏడాది పొడవునా భక్తులతో కిటకిటలాడే ప్రాంగణం. ప్రతి మాఘ అమావాస్య పర్వదినాన వన దుర్గమ్మ చెంతన మాఘ స్నానాలు చేసేందుకు లక్షలాదిగా భక్తులు ఇక్కడికి తరలి వస్తారు. మంజీరాలో పుణ్య స్నానమాచరించి వనదుర్గమ్మకు మొక్కులు మొక్కుకుంటారు. వన దుర్గమ్మ చెంత పుణ్య స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మక%శీ% మాఘ స్నానం ఆచరించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పాలకమండలి చైర్మన్ బాలాగౌడ్, సభ్యులు, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, సిబ్బంది ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. సింగూరు నుంచి వనదుర్గా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడంతో ప్రాజెక్టు నిండుకుండలా దర్శనమిస్తుంది. పుణ్య స్నానమాచరించేటప్పుడు భక్తులు నీటి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. సుమారు 150 మంది పోలీసులతో బందోబస్తు కల్పించనున్నారు. మెదక్ బస్సు డిపో నుంచి ప్రత్యేక బస్సులను కేటాయించారు. వన దుర్గమ్మ దర్శనానికి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేశారు. భక్తులకు నిలువ నీడ కల్పించేందుకు షామియానాలు, ముఖ్యంగా జల్లు స్నానాలు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు వాహనలకు పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించారు.



## చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ





ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సిఐటియు మున్సిపల్ కమిటీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించడం జరిగింది.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళ ప్రభుత్వం పై విధిస్తున్న నియంతృత్వ వైఖరి విడనాడి కేరళకు కేంద్ర ప్రభుత్వము నుండి రావలసినటువంటి నిధులను వెంటనే విడుదల చేయాలని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ రాజరిక పాలనలో ఏ విధంగా అయితే వ్యవహరిస్తారో అటువంటి వ్యవహారం ఇక నడవదని ఈ రోజు కేంద్ర ప్రభుత్వము వ్యవహారాలకు వ్యతిరేకంగా కేరళ ముఖ్యమంత్రి జంతర్ మంతర్ ముందు ధర్నా చేయడం జరుగుతుంది అందులో భాగంగా ఈ రోజు కూడా చౌటుప్పల్ కేంద్రంలో సి ఐ టి యు ఆధ్వర్యంలో ర్యాలీ బస్టాండ్ ముందు ధర్నా చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,సిపిఎం మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా , ఆదిమూలంనందీశ్వర్,బత్తులదాసు రైతు సంఘం మున్సిపల్ అధ్యక్షులు ఆకులధర్మయ్య,డి యాదయ్య, అంజయ్య , పారిజాత,మల్లమ్మ,చంద్రమ్మ,జొన్నకంటి దేవయ్య,కోళ్ల మల్లయ్య,దౌడి యాదగిరి దౌడి నర్సింహా,మల్లయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం మున్సిపల్ ఉపాధ్యక్షులు నెల్లికంటినర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల :

కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు మరియు రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు పిలుపు మేరకు అయిలాపూర్ గ్రామం లో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలోతెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారాస నాయకుడు బాల్క సుమన్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా కొంతం రాజం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పి, తాను చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షం లో బాల్క సుమన్ కోరుట్ల నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చిన తగిన గుణపాఠం చెప్తా%శీ% అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట సంజీవ్ రెడ్డి, ఏలేటి పుల్లారెడ్డి, తాటికొండ బాబు, ద్యావనపెల్లి రామకృష్ణ, గుగ్గిళ్ల స్వామి,మారంపెల్లి రాములు, ముక్కెర రాజేష్, మరుపాక సుమన్,గడ్డం హన్మక్క,బాధ విజయ్, వేల్పుల రాజు, ఎలైజర్, మారంపెల్లి అంజయ్య, రాములు, శివ, మధు, రాకేష్, శివ, నవీన్, లక్ష్మణ్, మల్లేష్, ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిశారు కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో గతంలో రెండు కోట్ల రూపాయల మేర ఇప్పుడు మూడు కోట్ల రూపాయల మేర సిసి రోడ్లు డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకు జువ్వాడి కృష్ణారావు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికిమంజూరు కు సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు



మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆయుర్వేద వైద్యంలో మెరిసిన విద్యార్థిని

-ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో టాపర్

- కుటుంబ సభ్యుల అభినందనల వెల్లువ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ, ఫిబ్రవరి08:

ఆయుర్వేద మెడిసిన్ ( బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసిన్ అండ్ సర్జరీ ) పరీక్ష ఫలితాల్లో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పాశికంటి సౌమ్యశ్రీ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించి వరంగల్ పేరును మరో మారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసింది.వరంగల్,హన్మకొండ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో 2014-2015 సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసన్ అండ్ సర్జరీ విద్యలో చేరింది.అక్టోబర్ లో ఆఖరి సంవత్సరం పరీక్షలు నిర్వహించగా జనవరి నెల 11 న ఫలితాలు వెలువడ్డాయి.ఇందులో ఈ కళాశాల నుంచి పరీక్షలు రాసిన 45 మంది విద్యార్థుల్లో 40 మంది ఉత్తీర్ణులయ్యారు.పాశికంటి సౌమ్యశ్రీ మాత్రం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో టాపర్ గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కాగా తన తల్లిదండ్రులు పాశికంటి రమాదేవి,శ్రీనివాస్ ప్రోత్సాహంతోనే తాను యూనివర్సిటీ స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించగలిగానని సౌమ్యశ్రీ తెలిపారు.చదువుకుంటున్న సమయంలోనే ప్రసూతి స్త్రీ రోగ చికిత్స,శల్య చికిత్సలో రెండు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు.ప్రసూతి స్త్రీ రోగ చికిత్సలో పీజీ చేసి మహిళలకు మంచి వైద్య సేవలను అందించాలని ఉందని తెలిపారు.



## పంట నష్ట పోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి




- ఏం.ఎస్.పి జిల్లా నాయకులు గువ్వల రవి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా వ్యాప్తంగా వడగండ్ల వర్షాలకు నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం నాలుగవ రోజు కు చేరుకున్నాయి.ఈ దీక్ష కు ఏం.ఎస్.పి జిల్లా నాయకులు గువ్వల రవి సంఘీబావం తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ జనగామ జిల్లా లో నలభై రెండు వేల ఎకరాలలో పంట నష్టం జరిగినది అని అధికారులు లెక్కలు తీసి రెండు రోజుల లో నష్ట పరిహారం వస్తుంది అని చెప్పి నేటి కి పది నెలలు గడిచిపోయాయి కానీ రైతుల ఖాతా ల లో డబ్బులు జమ కాలేదు అని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.మరియు కరుణాకర్ చేస్తున్న రిలే నిరాహారదీక్షల కు సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో చెరుకూరి సత్యనారాయణ, మినాలపురం జలందర్,కర్ల ఏలెందర్ రెడ్డి,యాసారపు రామచంద్రం,ఉడుతల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



మనోహరాబాద్ 08జనవరి(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ గురువారం భూమి పూజ చేసారు.గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు జిల్లా పరిషత్ నిధులతో గౌడ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపీ విటల్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ బిక్షపతి,ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్,నాయకులు వెంకట్ గౌడ్,సుధాకర్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పారిశుద్ధ పనులు ముమ్మరం



కలుపు మొక్కలు తొలగింపు రోడ్లు శుభ్రం

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో ఫరూఖ్ నగర్ మండలం 47 గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణలో గ్రామాల్లో పారిశుధ్య పనులు ఆరంభించారు. గురువారం ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామంలో పరిశుద్ధ పనులు చేపట్టారు. చేపట్టిన పారిశుద్ధ పనులను ప్రత్యేక అధికారి ఎంపీఓ గిరిరాజు పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా గిరిరాజు మాట్లాడుతూ...రోడ్లను పరిశుభ్రం చేయడం కలుపు మొక్కలు తొలగింపు,తాగునీటి పైప్లైన్ లీకేజీలు,హరితహారం మొక్కల, సంరక్షణ తదితర పనులు చేపట్టడం జరిగిందన్నారు.ప్రజలు భాగ్యస్వామంతో పల్లెలు పరిశుభ్రత మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనార్థాలపై అవగాహన కలిగి ఉండాలని వారం రోజుల పాటు సాగే ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని గ్రామ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఈ పరిసరాలు చెత్త వెయ్యరాదని ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించి మన ఆరోగ్యం పాటు ఇతరుల ఆరోగ్యాలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,పారిశుద్ధ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భువనగిరి టౌన్ బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 13 న నల్లగొండలో జరిగే బారీ బహిరంగ సభ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లాప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకి రవి శంకర్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి,టౌన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు,జెడ్పీటీసీలు, ఎంపిపిలు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,ప్రజా ప్రతినిదుల,నియోజకవర్గ మరియు మండల స్థాయి బి అర్ ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 8/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశానుసారం 2024 ఫిబ్రవరి 7 బుధవారం నుండి ఫిబ్రవరి 15 గురువారం వరకు జిల్లాలోని అన్ని మండలాలలో లోని పంచాయతీల్లో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా మండల పరిధిలోని పెనగడప గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ధన్బాద్ 2 సబ్ సెంటర్, పెనుబల్లి సబ్ సెంటర్, ధన్బాద్ సబ్ సెంటర్ మరియు అన్ని సబ్ సెంటర్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నేహా అమ్రిన్, స్టాఫ్ నర్స్ శంకరమ్మ ,హెచ్ ఇ ఓ వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రణీత్, ఫార్మసిస్ట్ సుభద్ర, జూనియర్ అసిస్టెంట్ లత, శ్రీహరి, రవి ఓఎస్ తదితరులు పాల్గొన్నారు

## పాలమూరు న్యాయ్ యాత్ర కార్నర్ మీటింగ్ ని విజయవంతం చేయాలి: తోట శ్రీహరి

దేవరకద్ర/అడ్డాకుల (ప్రజా గొంతుక)వికె



పాలమూరు న్యాయ యాత్ర కార్నర్ మీటింగ్ ని విజయవంతం చేయాలని అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి పిలుపునిచ్చారు

సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ శాసనసభ్యులు శ్రీ. చల్లా వంశీచంద్ రెడ్డి గారు తలపెట్టిన పాలమూరు న్యాయ యాత్ర శుక్రవారం ఉదయం 11:00 గంటలకు అడ్డాకుల మండల కేంద్రం బస్టాండ్ దగ్గర కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది.ఇట్టి యాత్రలో ముఖ్యఅతిథిగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూధన్ రెడ్డి పాల్గొంటున్నారు.కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములై మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ, , ఐ ఎన్ టి యు సి, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయలని తెలిపారు.

## రెండు వందల యూనిట్ ఉచిత విద్యుత్ పథకం సర్వే ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణం లో ప్రతి ఇంటిలో ఉన్న కరెంట్ మీటర్ లను సర్వే ప్రారంభించారు, ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులు కరెంటు మీటర్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు వారు కూడా సానుకూలంగా స్పందించి అడిగిన వివరాలను ఇవ్వడం జరిగింది, ప్రజా పాలనలో అప్లై చేసుకుని వారిని కూడా మరల అప్లై చేస్తున్నారు,వారు మాట్లాడుతూ ఇంటి యజమాని తో పాటు కిరాయి ఉన్న వారు కూడా ఈ పథకం కు అర్హులు వారి దగ్గరి నుండి రేషన్ కార్డు నెంబరు ఆధార కార్డు నెంబరు ఎంట్రీ చేయడం జరుగుతుందని చెప్పారు,ఇట్టి కార్యమంలో జగిత్యాల జిల్లా సూపర్డెంట్ ఇంజనీరింగ్ సత్యనారాయణ, డిఈ తిరుపతి, ఏడి అంజన్ రావు, ఏవో వసంతరావు, జేవో ఉత్తం నాయక్, ఏఈ శ్యాం,లైన్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు మరియు లైనమెన్ ,కరెంటు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బంజారా, లంబాడ ప్రజలు ఎంతో పవిత్రంగా పూజించే బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా ఫిబ్రవరి 15 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దీనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.బంజారా ప్రజలు గత పది సంవత్సరాలుగా సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలనీ అనేక సందర్భాల్లో డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు.అయినప్పటికీ గత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా,లంబాడ జాతి ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే బంజారా ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల ,ఫిబ్రవరి8

వేసవికాలం సమీపిస్తున్నందున మున్సిపాలిటీల పరిధిలో త్రాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యచరణ రూపొందించుకొని నీరందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్తో కలిసి జిల్లాలోని 7 మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో ఇంజనీరింగ్, మున్సిపల్ కమీషనర్లు కార్యచరణ ప్రకారం ప్రణాళికబద్ధంగా త్రాగునీటిని సరఫరా చేయాలని అన్నారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఆస్తి పన్ను, ఇతర పన్నులు 100 శాతం వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల, క్యాతన్పల్లి, మందమర్రి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, నస్పూర్, చెన్నూర్ మున్సిపల్ కమీషనర్లతో ఆయా మున్సిపాలిటీల వారిగా నీటి ఎద్దడి, లీకేజీలు, పైప్లైన్లు, ఓవర్హెడ్ ట్యాంకులు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమీక్షతో పాటు పలు సూచనలు, సలహాలు చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారం దిశగా ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందించడంతో పాటు సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ పథకాల కొరకు, సమస్యల పరిష్కారం కొరకు అందిన దరఖాస్తులలో గ్యాస్ కనెక్షన్ల కొరకు ఈ నెల 9, 10 తేదీలలో పూర్తి చేసేందుకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని, రిజిస్టర్లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి వివరాలు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో అధికారులు, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమస్యలను గుర్తించాలని, వేసవిలో త్రాగునీటి కొరత సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చే వారంలో సమావేశం ఉంటుందని, ఆయా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలు, పురోగతి చర్యలపై పూర్తి నివేదికతో హాజరు కావాలని తెలిపారు. ఈ మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైటింగ్ పొట్టి పరీక్షలో ప్రతిభ కనపర్చిన రాయికల్ విద్యార్థి ఆదితి





హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి తండ్రి ఈద్గాన్ పల్లి ఆశన్న గౌడ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

పరిగి బ్రాంచ్ బ్రిలియంట్ స్కూల్ రైడింగ్ పోటీ పరీక్షలో వివిధ ప్రాంతాలకూ చెందిన బ్రిలియం స్కూల్ నుండి రైటింగ్ పోటి పరీక్షల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచ్ లు షాద్ నగర్ , హైదరాబాద్, పరిగి, వికారాబాద్ ప్రాంతానికి చెందిన బ్రాంచ్ ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ బ్రాంచ్ విద్యార్థిని రైటింగ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచారు.విద్యార్థి ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ గ్రామాన్నికి చెందిన ఈద్గన్ పల్లి ఆశన్న గౌడ్ , గాయత్రీ గార్ల కుమార్తె ఆదితి ప్రియ మొదటి బహుమతి గెలవడం సంతోషకరమైన విషయమని స్కూల్ యాజమాన్యం తెలిపింది.దీని పట్ల హర్షం వ్యక్తం చేసిన షాద్ నగర్ బ్రాంచ్ స్కూల్ యాజమాన్యం , కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## గ్రామాల్లో బిజెపి చలో గావ్ అభియాన్



దేవరకద్ర( ప్రజా గొంతుక):వికె

దేవరకద్ర మండలంలోని గద్దె గూడెం, జీనుగురాల గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి మండల నాయకులు నాగిరెడ్డి లు మాట్లాడుతూ దేశంలో ఉన్న పేదలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందన్నారు. ప్రతి కుటుంబానికి పిఎం కిసాన్ ఉజ్వల సిలిండర్లను అందించి ఆదుకుందన్నారు. ప్రతి రైతుకు పిఎం కిసాన్ కింద 6000 రూపాయలను అందించిన ఘనత మోడీకి తక్కుతుందన్నారు. బిజెపి చలో గావ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి బిజెపి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రాజు,కేశవులు వెంకటేష్ సురేందర్,కృష్ణయ్య శ్రీహరి ,ప్రవీణ్ కుమార్,వెంకటేశ్వర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శప్రాయుడు మంచి కంటి

# సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా 29వ వర్ధంతి సభ



ఖమ్మం నగరంలో మంచికంటి రాంకిషన్ రావు విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

ఖమ్మం ఫిబ్రవరి 8 ( బ్యూరో న్యూస్ )

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులి

ఖమ్మం : ప్రజలకు, కమ్యూనిస్టులందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి రాంకిషన్రావు అని, ఆయన విగ్రహాన్ని ఖమ్మం నగరంలో ప్రతిష్ఠించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కొనియాడారు.స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం నందు గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసన సభ్యులు అమరజీవి కామ్రేడ్ మంచికంటి రాంకిషన్రావు 29వ వర్ధంతి సభ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా పొన్నం వెంకటేశ్వరరావు మంచికంటి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

అనంతరం పోన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించి 3సార్లు శాసన సభ్యుడుగా గెలిచిన మంచికంటి రాంకిషన్రావు సేవలు, అంకిత భావం కనపరుస్తూ, పేదల పట్ల తనకు వున్న యావదాస్తులను మొత్తం పేదల ప్రజల అభివృద్ధి కోసం త్యాగంచేసిన గొప్ప వక్తి అని తెలిపారు. ప్రజలే తన ఆస్థిగా భావించి, పేద ప్రజల కోసం సర్వం దారపోసిన మహనీయుడు మంచికంటి వర్ధంతిని పురస్కరించుకొని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ సెంటర్లో బైపాస్ రోడ్డుపై వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి ప్రభుత్వాన్ని కోరుతుంది. ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు మంచికంటి రాంకిషన్ రావు జ్ఞాపకార్థం స్థానిక మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, అన్ని రాజకీయ పార్టీల వారు విగ్రహ ప్రతిష్ఠకు మద్దతు పలకాలని కోరారు.

నాడు తెలంగాణ సాయుధ పోరాటంలోనూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా దళాలు నడిపి పేద ప్రజలను, దొర గడీల నుండి విముక్తి చేసిన గొప్ప పోరాట ధీశాలి అని అన్నారు. నాడు కమ్యూనిస్టు ఉద్యమంపై కాంగ్రెస్ దాడులు జరుగుతున్నా ఎదురొడ్డి ముందు నిల్చి పోరాడిన గొప్ప యోధుడన్నారు. పార్టీ నిర్ణయం చేసిన వెంటనే తనకు ఉన్న 600 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన ప్రజా నాయకుడని, భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేద ప్రజల పక్షాన చివరి వరకు పోరాడిన వ్యక్తి అన్నారు. శాసన సభ్యునిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాససభలోనూ, ప్రభుత్వంపై పోరాడిన వ్యక్తి అన్నారు. అలాంటి కామ్రేడ్ స్ఫూర్తితో పార్టీపై విశ్వాసాన్ని ఉంచి ప్రజా సమస్యలపై మరింత ఉద్యమించాలన్నారు.

ఈ సభలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు %వీ%.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్ ,ఆర్.ప్రకాష్ ,షేక్ బషీరుద్దీన్, నాయకులు బోడపట్ల సుదర్శన్,బివికె సభ్యులు జాన్,రామారావు,అఫ్జల్,శ్రీమనారాయణ,నెల్లూరి వీరబాబు,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మానవ మృగం నెతన్యాహు!




ఒకవైపు మేకతోలు కప్పుకున్న అమెరికా పులి శాంతివచనాలు, మరోవైపు మానవరూపంలో ఉన్న మృగం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనియన్లను తుదముట్టించేంతవరకు మారణకాండను ఆపేది లేదంటూ వీరంగం. గాజాపై ఇజ్రాయిలీ మిలిటరీ చక్రబంధం, మారణ కాండ గురువారం నాటికి 125వ రోజులో ప్రవేశించింది. ఒకవైపు ముష్కరదాడులు మరోవైపు పారిశుధ్యలేమి, ఆకలి ముప్పుతో లక్షలాది మంది పౌరులు తల్లడిల్లుతున్నారు. ఎప్పుడేం జరుగుతుందో, మధ్యప్రాచ్యం, పశ్చిమాసియాలో ఏపరిణామాలు, ఏపర్యవసానాలకు దారితీస్తాయో తెలియని స్థితి నేడుంది. పన్నెండు లక్షల మందికి పైగా అమాయక పాలస్తీనియన్లు రక్షణ పొందుతున్న రఫా నగరం, పరిసరాలపై భీకరదాడులు జరపాలని నెతన్యాహు ఆదేశించాడు. ఇప్పటికే దాడుల్లో 27,708 మంది ప్రాణాలు కోల్పోయారు. 67,147 మంది గాయపడ్డారు. బతికి ఉన్నవారికి చికిత్స చేసేందుకు ఉన్న ఆసుపత్రులను కూడా నాశనం చేశారు. నిలువనీడ లేకుండా చేసేందుకు గాజాలోని భవనాలన్నింటినీ వరుసగా నేలమట్టం చేసుకుంటూ వస్తున్నారు. ఈ పూర్వరంగంలో ఒక మెట్టు దిగివచ్చిన హమాస్ తమ వద్ద ఉన్న బందీలు, ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న తమవారి విడుదలకు నాలుగున్నర నెలల పాటు కాల్పుల విరమణ సంధి ప్రతిపాదన చేసింది. దీని గురించి చర్చించేందుకు తమ ప్రతినిధి బృందం ఈజిప్టు రాజధాని కైరో వెళుతున్నట్లు హమాస్ సీనియర్ నేత ఒసామా హమదాన్ ప్రకటించాడు. ఆ బృందం ఇంకా అక్కడికి చేరుకుందో లేదో తెలియక ముందే ససేమిరా అంగీకరించేది లేదంటూ నెతన్యాహు ప్రకటించాడు. శాంతి యత్నాలంటూ పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, అధినేత జో బైడెన్ ఇప్పుడేం చేస్తారో చూడాలి. యావత్ ప్రపంచం, ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో మెజారిటీ దేశాలు డిమాండ్ చేస్తున్నట్లుగా ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిలిపి వేయిస్తారా లేక ఆత్మరక్షణ పేరుతో ఇంకా కొనసాగించేందుకు మద్దతు ఇస్తారా!

గాజాను స్వాధీనం చేసుకొనేందుకు, హమాస్‌కు ఎలాంటి పాత్ర లేకుండా చేసేందుకు అవసరమైతే మరికొన్ని నెలలపాటైనా దాడులను కొనసాగిస్తామని నెతన్యాహు చెబుతున్నాడు. ఇప్పటికే పాలస్తీనా ప్రాంతాలైన గాజా, పశ్చిమ గట్టులో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నది. గడచిన నాలుగునెలల కాలంలో 84 మంది పాలస్తీనియన్ జర్నలిస్టులను చంపివేశారని వారిలో 20 మంది యుద్ధ రంగంలోనే మరణించారని ఆ ప్రాంతంలో జర్నలిజాన్ని తుడిచిపెట్టారని సరిహద్దులు లేని విలేకర్ల సంస్థ (ఆర్ఎస్ఎఫ్) ప్రకటించింది. తక్షణమే ఈ మారణకాండను నిలిపివేసేందుకు అంతర్జాతీయ సంస్థలు ఒత్తిడి తేవాలని, జర్నలిస్టుల రక్షణకు ఐరాస భద్రతా మండలి తీర్మానం 2,222ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఇజ్రాయిల్ దాడులను తీవ్రతరం చేసేందుకు నిర్ణయించటంతో పాలస్తీనియన్లకు మద్దతు ఇస్తున్న లెబనాన్‌లోని హిజబుల్లా సాయుధ సంస్థ సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ మిలిటరీపై క్షిపణులతో దాడులకు దిగింది. దానికి ప్రతిగా యుద్ధ విమానాలతో ఇజ్రాయిల్ తెగ బడింది. శాంతి ప్రతిపాదనలను నెతన్యాహు తిరస్కరించిన తరువాత కూడా అమెరికా మంత్రి బ్లింకెన్ టెల్ అవీవ్‌లో కొందరు మంత్రులతో మాట్లాడినట్లు వార్తలు. తమ బందీల విడుదలకు హమాస్‌తో ఒప్పందానికి అంగీకరించటం అంటే హమాస్ విశ్వసనీయతను అంగీకరించటం, దానికి గుర్తింపునివ్వటమే, అమాయకుల ప్రాణాలు హరించటాన్ని ఆమోదించటమే అనే భావనతో నెత న్యాహు ఉన్నాడు. బందీలుగా ఉన్నవారి రక్షణ గురించిగాక తన రాజకీయ భవిష్యత్, ప్రయోజనాలను గురించే చూస్తున్నాడన్నది తాజా వైఖరితో మరింత స్పష్టమైంది. ఇలాంటి ఇజ్రాయిల్‌ను బేషరతుగా అమెరికా సమర్ధించనుందనే విశ్లేషణలు వెలు వడ్డాయి. గాజాపై త్రివిధ దళాలు విరుచుకుపడుతున్నాయి. కొంపాగోడు కోల్పోయిన జనాలను అటు నుంచి ఇటు నుంచి అటూ తరుముతూ రాక్షసానందం పొందుతున్నాయి. ప్రారం భం నుంచి జరుగుతున్న పరిణామాలు, అమెరికా తీరు తెన్నులను చూసినపుడు నిజానికి ఇదేమీ ఆశ్చర్యం కలిగించే పరిణా మం కాదు. పాలస్తీనియన్లపై మారణకాండ జరుపుతున్న ఇజ్రాయిలీ దురహంకారులది ఎంత బాధ్యత ఉందో దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాలదీ అంతే బాధ్యత, నేరం కూడా ఉందన్నది స్పష్టం. ప్రపంచ వ్యాపితంగా ప్రతి రోజూ ఈ దుర్మా ర్గాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరుపుతున్నా మానవతావాద కబుర్లు చెప్పే ఈ ప్రబుద్ధులకు పట్టలేదు. వీరి దుర్మార్గాన్ని మరింతంగా ఎండగడుతూ ఒత్తిడి పెంచటం తప్ప మరొక మార్గం లేదు.

# ప్రగతిశీల శక్తులు కాంగ్రెస్ ముందుంచాల్సిన షరతులు

అరవై రోజులు నిండని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందనుకున్నా, రెండు మూడు ఘటనలతో దాని విధానమేంటో...

ప్రగతిశీల శక్తులు కాంగ్రెస్ ముందుంచాల్సిన షరతులు



అరవై రోజులు నిండని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందనుకున్నా, రెండు మూడు ఘటనలతో దాని విధానమేంటో అర్థమవుతున్నది. ఫార్మా సిటీ రద్దు అని మాటమార్చడంబీ వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను అర్ధరాత్రి పోలీసులు కూల్చడంబీ హైదరాబాద్‌లో 'రామ్ కే నామ్' డాక్యుమెంటరీ ప్రదర్శనను అడ్డుకోవడం, నిర్వాహకులపై కేసులు పెట్టడం... ఇవన్నీ చూస్తే రేవంత్ అంటున్న ప్రజా పాలన కొత్త సీసాలో పాత సారాయి లాంటిదేనా అన్న అనుమానం కలుగుతున్నది. కొత్త ప్రభుత్వం ఇప్పటికీ అడుగులు తడబడుతోంది.

కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఫాసిస్టు పోకడలకు కొరతేమీ లేదు. అటూ మైనారిటీలను, ఇటు దళితులను అణచివేయడంలో ఈ పార్టీ పాత్రేమీ తక్కువ కాదు. హిందూత్వ పోకడలకు ఈ పార్టీ దూరంగా ఉండలేదు. కాకపోతే, ఆరెస్సెస్‌తో కాంగ్రెస్ సంబంధం పరోక్షంగా వుంటే బీజేపీది ప్రత్యక్ష సంబంధం. ఇతర ధోరణులకు, ప్రయోజనాలకు కాంగ్రెస్ కొద్దిగా చోటు కల్పిస్తుంటే బీజేపీ ఫాసిస్టు ధోరణులను నగ్నంగా ప్రదర్శిస్తున్నది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ తేడా పరిగణించదగినదే అయినప్పటికీ, అంత మాత్రం చేతనే కాంగ్రెస్ పార్టీని ప్రజాతంత్ర శక్తిగా గుర్తించలేం.

ప్రస్తుతం అసంఘటితంగా ఉన్నప్పటికీ, తెలంగాణలో విప్లవ ప్రగతిశీల శక్తుల బలం చాలా ఎక్కువ. ప్రస్తుతం బీఆర్ఎస్ మళ్లీ రాష్ట్రంలో కోలుకొనే పరిస్థితి కనపడటం లేదు. ప్రతిపక్ష స్థానంలోకి వచ్చేందుకు ఆరెస్సెస్ మార్గదర్శకత్వంలో బీజేపీ కసరత్తు చేస్తున్నప్పటికీ తెలంగాణ ప్రజల స్వభావం రీత్యా అంత సులువుగా మతతత్వ శక్తులకు స్థానం దక్కే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో ప్రగతిశీల, ప్రజాస్వామిక, లౌకిక శక్తులు ఏకమై ఐక్యతతో ఒక శక్తిగా ఎదిగేందుకు పరిస్థితి సానుకూలంగా ఉన్నది. ఈ దిశగా వెళ్లటంలో దేశవ్యాప్త స్థాయిలో కాంగ్రెస్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం అవసరం కావచ్చు. కానీ, కాంగ్రెస్ పార్టీ పరిమితులను గుర్తించకుండా దానిని ప్రజాస్వామిక శక్తి అని కీర్తించి ముందుకు వెళ్లితే మాత్రం నిన్నటిదాక బీఆర్ఎస్‌తో పడిన ఇబ్బందులన్నీ పునరావృతం కాక తప్పదు. ఆ పని చేసిన పార్టీలు, సంస్థలు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదు. అసలు ఏ షరతులతో ప్రగతిశీల శక్తులు, వామపక్షాలు కాంగ్రెస్‌తో ఒప్పందానికి రావచ్చు?

మొట్టమొదటిది భూస్వామ్య శక్తులను కూలదోసే క్రమంలో ప్రజలు సాధించుకున్న అన్ని విజయాలకు గ్యారంటీ ఇవ్వాలి. అంటే భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకున్న భూములకు గ్యారంటీ యివ్వాలి. ధరణి పోర్టల్‌ను పైపైన విమర్శించినంత మాత్రాన సరిపోదు. దొరల చేతుల్లో పడావుగా పడివున్న భూములు ఇపుడు సస్యశ్యామలం అవుతుండటంతో ఈ సమస్య సుదీర్ఘకాలం కొనసాగగలదు. ఈ సందులో కార్పొరేటు సంస్థలు చొరబడి కారుచౌకగా ఈ భూములను హస్తగతం చేసుకోగలవు. తెలంగాణలో వనరుల దోపిడీని అరికట్టాలి. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా కరువుల, వరదల నివారణకు గ్యారంటీ ఇవ్వాలి.

భూస్వామ్య శక్తులను కూలదోయడం వల్ల ఉత్పత్తి శక్తులు ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా పెరిగినాయి. కానీ, వనరులన్నీ కార్పొరేటు కబంధ హస్తాల్లో ఇరుక్కుపోయి ఉన్నందువల్ల ఇది తీవ్రమైన నిరుద్యోగానికి దారి తీసింది. దేశభక్తియుత, శాస్త్రీయమైన పారిశ్రామిక విధానాన్ని అనుసరించడం ద్వారా నిరుద్యోగాన్ని, నిత్య దారిద్ర్యాన్ని నివారించాలి. ఈ అంశాలను రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందు పెట్టాలి.

ప్రజాపాలన, ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని కొత్త ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ అవి అమలు అవుతాయన్న గ్యారంటీ లేదు. వాటిని అమలు చేయించుకోవడం కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండి నిరంతర పోరాటం జరపాలి. తెలంగాణలో రక్తపాతాన్ని నివారించడం కోసం మావోయిస్టు పార్టీతో మరోసారి చర్చలు జరపాలి. విప్లవ ప్రజా సంఘాలపై నిషేధం ఎత్తివేయాలి. కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన ఊపా వంటి కేసులను ఎత్తివేయాలి. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లిఖిత పూర్వకంగానే ప్రకటించాలి. నూతన ప్రభుత్వం ముందు కనీస కార్యక్రమంగా ఉండాలి. ఈ షరతుల విషయంలో ఎటువంటి రహస్య ఒడంబడికలకు తావివ్వరాదు.

స్పష్టమైన కార్యక్రమంతో ముందుకు వెళ్లాలి. అపుడే సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఫలితాలను భవిష్యత్తు తరాలు అనుభవించగలుగుతాయి. కేసీఆర్ చేతిలో మోసపోయినట్లుగా మరోసారి కాంగ్రెస్ చేతిలో మోసపోకుండా సమాయత్తం కావలసిన తరుణమిది.